ఆంధ్రభూమి వివిధవార్షికోపాయనము

ఆదివారం 24-10-1971

స్వరాజ్యం

—డా॥ స్. రాంబాబు

"బ్రాబుగారు! ఇవాళ ఊళ్ళో ఒకటే తమాషా జరిగింది. కరణంగారు బాగా మండి పడుతున్నారు" అంటూ ఏదు గెత్తుకొచ్చి చెప్పిన పాలేరు మాట విని కాల్పొస్ దీక్షగా చదువుకుంటున్న పుస్తకాన్ని ఒదిచి "ఏం జరిగింది' వెంకన్నా! ఎందుకు కరణంగారు మండిపడున్నాడు?" అని అడిగాడు హరికృష్ణ ఆశ్చర్యం,ఆసక్తి మేళవించే స్వరంతో వెంకన్న చేతికర్రను ఏటు వాలుగా నిలిపి దానిపై రెండు చేతులను మోపి" అదేనండి... ఆ పట్నం అమ్మాయి ఉంది చూడాడూ... ఆఅమ్మాయి మధ్యలోనే "ఏ అమ్మాయి" అంటూ అడిగాడుహరికృష్ణడుతూహలంతో "అదేనండి మొన్న పట్నం నుండి వచ్చిన అమ్మాయి అదేనండి గడియారం పెట్టుకున్న తెల్లచీర అమ్మాయి" అంటూ వెంకన్న వివరించబోయాడు. హరికృష్ణ వికుక్కున్నాడు. "అబ్బ! ఏవ్రా ఆ అమ్మాయి? మునసబ్ గారి కూతురా? లేక రెడ్డిగారి బిడ్డా?" వెంకన్నకు కాస్త కోపమొచ్చింది "ఏహే! పిల్ల ఊరూరుపన్చి ప్రాక్టీసు చెయ్యటంలేదు కదా! ఎవరో ఏమిటో తెలియనా ఏంటి? అదేనండి క్రొత్తగా వచ్చిన అమ్మాయండి. అమ్మాయి. ఎర్రమ్మాయి ఆ ఆ తట్టిండి. డాక్టరమ్మాయండి"

"డాక్టరమ్మాయా" విస్తుబోతూ ప్రశ్నించాడు హరికృష్ణ. బాబుగారి మొములోని ఆశ్చర్యతను పసిగట్టి "అయితే బాబుగారికి ఆ కొత్తమ్మాయి మన ఊరు వచ్చినట్లు తెలవదన్నమాట" అని స్వగతంగా అనుకున్నట్లుగా అన్నాడువెంకన్న "ఊరు" అంటూ తలాడించాడు హరికృష్ణ వెంకన్న ఉత్సాహంగా ఆ అమ్మాయిని గూర్చి చెప్పప్రారంభించాడు "మరే బాబుగారూ నాలుగు రోజుల క్రితం అంటే బుధవారం నాడు ఉదయం ఆ రెండు జడలఅమ్మాయి మన ఊళ్ళోకి వచ్చిందండి. ఆవిడతో పాటు ఆవిడ స్నేహితులు కూడా వచ్చారండి. ఆళ్ళంతా ఏమిటేమిటో దస్కాలు, సామానులు పట్టుకొచ్చారండి"

"ఊ"

"ఆ మరునాడు ఉదయం ఆ రెండు జడల అమ్మాయి ఓ గది బాడుగకు తీసుకుందండి. ఆ తర్వాత ఆమె స్నేహితులంతా వట్టం వెళ్ళిపోయారండి"

"....."

"ఇయ్యాలేమో ఆ అమ్మాయి మన ఊళ్ళో "మందుల దవాఖానా" ఖులాయిస్తానని రావుగారిని బంగాళా అద్దెకడిగిందటండి. రావుగారు ఒప్పుకున్నారట! ఈ విషయం తెలిసిన కరణంగారు మండిపడుతున్నారు. తనను అడక్కుండా తనతో చెప్పకుండా ఓఆడపిల్ల ఈ ఊళ్ళో దవాఖాన ఖులాయించడమేమిటని కోపంగా ఉన్నారు. మొత్తానికి భలేకతగా ఉందండి"అంటూ చెప్పడం ఆపి పొలాలనుండి దృష్టిమరల్చి హరికృష్ణవైపుమారాడు వెంకన్న. అక్కడ బాబుగారు లేరు. దూరాన ఊళ్ళోకి పరుగెత్తుతూ కన్పించారు.

* * *

"నాపేరు హరికృష్ణండి. బి.యస్.సి పూర్తిచేసి ఇక్కడే వ్యవసాయం చేస్తున్నాను.

"నమస్కారం కూర్చోండి"అందిఆమె.

"మీ గురించి విన్నాను. మీ ఆశయం గొప్పది. మీలాంటి విద్యావంతులు ఇలా అడుగుముందుకు వేయలేనంతకాలం ఈ పల్లెటూర్లు బాగుపడలేవు. మీరు మాఊళ్ళో హాస్పిటల్ నెలకొల్పబోతున్నారంటే నాకు చాలా ఆనందంగా ఉంది. మీరు.మా ఊరి ప్రజలకు మహోపకారం చేయబోతున్నారు మీ సేవను మేము..."

"ఆపండి"అనిఆమెఅంది "మానవసేవ మా డాక్టర్ల విద్యుక్తధర్మం హరికృష్ణగారూ! అయితే పదేళ్ళాయి ఒక్కొక్కరి మహ ధర్మాన్ని పరీక్షిస్తుంటాయి! పల్లెటూరల్లో ప్రాక్టీస్ ఒకవిధంగా సాహసమే! కానీ మీలాంటి యువకుల సహకారం ఉంటుందని ఆశించాను మీగూర్చి శాస్త్రిగారు చెప్పారు" హరికృష్ణ కాస్త సిగ్గుపడ్డాడు అంతలోనే తేరుకొని "ఒక ఆడపిల్ల ఊరూరుపన్చి ప్రాక్టీసు చెయడంటే భయపడ్డాను" అన్నాడు "దాని రంత ఆలోచన ఎందుకండి? ఎల్లుండే! పదిహేను ఆగస్టునాడే ప్రారంభోత్సవం జరుపుదాం స్వాతంత్ర్య దినోత్సవాన ప్రారంభించడం శుభదాయకంగా ఉంటుంది"

ఆమె మాటవిని అదిరి పడ్డాడు హరికృష్ణ "ఏమిటేమిటి? ఎల్లుండా? పదిహేనో తేదీనా?" గాబరా పడుతూ ప్రశ్నించాడు "ఔను రావుగారు తమ బంగళాలో ముందు భాగం యివ్వటానికి ఒప్పుకున్నారు. ఏం ఎందు కంత గాబరా పడుతున్నారు?" అతని కందలోకి సూటిగా చూస్తూ అడిగింది. "చూడండి! లేక లేక హాస్పిటల్ నెలకొల్పబడుతుందంటే మీకు గొప్ప కాకుండ పనుగ. కానీ మాకుచాలా గొప్ప పండుగ.ఆందులో స్వాతంత్ర్య దినాన ప్రారంభోత్సవం ఓపెనింగ్ సెర్మనీ చాలా మనంగా చేయాలి. మినిస్టర్ గారిని ఏప్పుడు పిలవాలి? అలంకరణ ఏప్పుడు చేయాలి? స్టేజ్ బొత్తిగా లైం లేదు" హరికృష్ణడిగుబుడుపడుతున్నాడు అమె కాపీకప్పును అతని ముందున్న టేబుల్‌పై ఉంచుతూ "హరికృష్ణగారూ- మీరు ఆ విషయాలగూర్చిఆలోచించకండి! నాకు ఆ ఆడంబరాలన్నా పన్నాసాలు. ఫోటోలు వగైరా నచ్చవు. ఓపెనింగ్ సెర్మనీ చాలా సింపుల్‌గా జరగాలి. మన గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు చాలు. స్వాతంత్ర్య దినోత్సవాన ఓపెన్ చేస్తున్నాం కనుక పతాకావిష్కరణ తర్వాత హాస్పిటల్‌కు ప్రారంభోత్సవం చేద్దాం. ఏమంటారు?"

ఆమె మాటవిని మరోమారు ఆశ్చర్యపోయాడు హరికృష్ణ, ఆమెభావాలు ఇంతతొందర్లో అర్థం చేసుకోవటం తనకు సాధ్యం కాదనుకున్నాడు. "సరే! మీరు చెప్పినట్లుగానే చేద్దాం గానీ మునసబ్ గారు కరణంగారు ఒప్పుకుంటారాఅని?" తన అనుమానాన్ని వెల్లడించాడు. "ఒప్పించాలి. అది మీ బాధ్యత"ఆమె అంది. ఆ మాటవిని మరోమారు ఆశ్చర్యపోయాడు హరికృష్ణ. పైకి మాత్రం గంభీరంగా మారిపోయి "తప్పకుండా"అన్నాడు ఆమె ఆనందంతో "థ్యాంక్స్"అంది. "ముందు కాఫీ తీసుకోండి. చల్లారిపోతుంది"

ఇంతలో శాస్త్రిగారు పంచాంగం చేతబూని ఆతంగా వచ్చారు. ఆయనకు వయసు పళిన కారణంగా చూపుసరిగా అనదంలేదు. కుర్రసహాయంతో ముందుకు వచ్చి హరికృష్ణను పరీక్షగాచూచి "ఓహ్! నువ్వా హరికృష్ణా" అన్నాడు. ఈ లోపలే హరికృష్ణలేచి నిల్చుండి"నమస్కారమండి అంటూ నమస్కరించాడు. "అంతా బాగున్నారా?"శాస్త్రిగారు ఒకచేతితో చేతికర్రను పట్టుకొని మరోచేతిని అభయమిస్తున్న రూపంలో చిన్నగా ఊపుతూ అడిగారు. "ఆ మీ దయవల్ల అంతా కులాసేనండి" హరికృష్ణ చిన్నగా నవ్వుతూ అన్నాడు" నాదయ ఏముంది నాయనా? అంతా భగవత్స్వరూపుడు" అంటూ శాస్త్రిగారు ఆమె వైపు తిరిగి"అమ్మాయ్! రాధా!పదిహేనవ తేదీనాడు ముహూర్తంకూడా దివ్యంగా ఉంది. సరిగా పదిగంటలకు వైద్యశాలకు ప్రారంభోత్సవం జరగాలి"అంటూపంచాంగంలోని పేజీలను త్రిప్పసాగాడు."మేము అదే అనుకుంటున్నాం బాబాయ్! కాలం కూడా మనకు అనుకూలంగా ఉందన్న మాట"అంది రాధ తృప్తిగా నిట్టూరుస్తూ. "మంచిదమ్మా! అలాగే కానియ్" అంటూ శాస్త్రిగారు హరికృష్ణవైపు తిరిగి"కృష్ణయ్యా! చాలా రోజుల తర్వాత మనఊళ్ళో దవాఖానా ప్రారంభం కావడం నాకు సంతోషంగా ఉందోయ్. ఈ సత్కార్యానికినువ్వు కూడా ఈ అమ్మాయికి సహాయంచేయాలోయ్" అన్నాడు చనువుగా అతని భుజాన్ని చరుస్తూ "తప్పకుండా మరి మీద మాత్రం ఆ సభకు అధ్యక్షత వహించాలి" అన్నాడు హరికృష్ణ నవ్వుతూ. ఆమాటకు శాస్త్రిగారి మొములోని ముడుతపడ్డ చర్మం ఓమారు విచ్చుకుంది. లోతైన ఆ కండ్లలో ఆనందం నృత్యంగా కన్పించింది తప్పకుండా" అన్నాడాయన గంభీరంగా.

"మహా జనులారా! పురప్రముఖులారా! నేడు మన గ్రామంలో ఈ వైద్యశాల ప్రారంభం కావడం మనఅందరిఅదృష్టం. శ్రీ వెంకట్రామయ్యగారి స్మృతిన ఈవైద్యశాల ప్రారంభం కావడం నాకు చాలా భారతీయ సంస్కృతి పూర్తిగా తెలియినట్లుగా మాట్లాడటం వగైరా లక్షణాలు చదువుకున్న ప్రతి యువతికీ ఉంటాయనుకున్నానే? ఆమె ఎంత నిరాడంబరంగా ఉంది! ఎంత కలుపుగోలుగా మాట్లాడుతున్నది! ఈమె వ్యక్తిత్వం ముందు నా ఆశయం ఏంత? "

"ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్" అంటూ ఆమె రెండు కాఫీ కప్పులతో తిరిగి వచ్చింది. హరికృష్ణ ఆలోచనల నుండి తెప్పరిల్లి "అబ్బే! ఏం లేదండి! మీరు హాస్పిటల్ ఎన్నాడు ఓపెన్ చేస్తే బాగుంటుందా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు "దాని రంత ఆలోచన ఏందు కండి? ఎల్లుండే! పదిహేను ఆగస్టునాడే ప్రారంభోత్సవం జరుపుదాం స్వాతంత్ర్య దినోత్సవాన ప్రారంభించడం శుభదాయకంగా ఉంటుంది"

ఆమె మాటవిని అదిరి పడ్డాడు హరికృష్ణ "ఏమిటేమిటి? ఎల్లుండా? పదిహేనో తేదీనా?" గాబరా పడుతూ ప్రశ్నించాడు "ఔను రావుగారు తమ బంగళాలో ముందు భాగం యివ్వటానికి ఒప్పుకున్నారు. ఏం ఎందు కంత గాబరా పడుతున్నారు?" అతని కందలోకి సూటిగా చూస్తూ అడిగింది. "చూడండి! లేక లేక హాస్పిటల్ నెలకొల్పబడుతుందంటే మీకు గొప్ప కాకుండ పనుగ. కానీ మాకుచాలా గొప్ప పండుగ.ఆందులో స్వాతంత్ర్య దినాన ప్రారంభోత్సవం ఓపెనింగ్ సెర్మనీ చాలా మనంగా చేయాలి. మినిస్టర్ గారిని ఏప్పుడు పిలవాలి? అలంకరణ ఏప్పుడు చేయాలి? స్టేజ్ బొత్తిగా లైం లేదు" హరికృష్ణడిగుబుడుపడుతున్నాడు అమె కాపీకప్పును అతని ముందున్న టేబుల్‌పై ఉంచుతూ "హరికృష్ణగారూ- మీరు ఆ విషయాలగూర్చిఆలోచించకండి! నాకు ఆ ఆడంబరాలన్నా పన్నాసాలు. ఫోటోలు వగైరా నచ్చవు. ఓపెనింగ్ సెర్మనీ చాలా సింపుల్‌గా జరగాలి. మన గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు చాలు. స్వాతంత్ర్య దినోత్సవాన ఓపెన్ చేస్తున్నాం కనుక పతాకావిష్కరణ తర్వాత హాస్పిటల్‌కు ప్రారంభోత్సవం చేద్దాం. ఏమంటారు?"

ఆమె మాటవిని మరోమారు ఆశ్చర్యపోయాడు హరికృష్ణ, ఆమెభావాలు ఇంతతొందర్లో అర్థం చేసుకోవటం తనకు సాధ్యం కాదనుకున్నాడు. "సరే! మీరు చెప్పినట్లుగానే చేద్దాం గానీ మునసబ్ గారు కరణంగారు ఒప్పుకుంటారాఅని?" తన అనుమానాన్ని వెల్లడించాడు. "ఒప్పించాలి. అది మీ బాధ్యత"ఆమె అంది. ఆ మాటవిని మరోమారు ఆశ్చర్యపోయాడు హరికృష్ణ. పైకి మాత్రం గంభీరంగా మారిపోయి "తప్పకుండా"అన్నాడు ఆమె ఆనందంతో "థ్యాంక్స్"అంది. "ముందు కాఫీ తీసుకోండి. చల్లారిపోతుంది"

ఇంతలో శాస్త్రిగారు పంచాంగం చేతబూని ఆతంగా వచ్చారు. ఆయనకు వయసు పళిన కారణంగా చూపుసరిగా అనదంలేదు. కుర్రసహాయంతో ముందుకు వచ్చి హరికృష్ణను పరీక్షగాచూచి "ఓహ్! నువ్వా హరికృష్ణా" అన్నాడు. ఈ లోపలే హరికృష్ణలేచి నిల్చుండి"నమస్కారమండి అంటూ నమస్కరించాడు. "అంతా బాగున్నారా?"శాస్త్రిగారు ఒకచేతితో చేతికర్రను పట్టుకొని మరోచేతిని అభయమిస్తున్న రూపంలో చిన్నగా ఊపుతూ అడిగారు. "ఆ మీ దయవల్ల అంతా కులాసేనండి" హరికృష్ణ చిన్నగా నవ్వుతూ అన్నాడు" నాదయ ఏముంది నాయనా? అంతా భగవత్స్వరూపుడు" అంటూ శాస్త్రిగారు ఆమె వైపు తిరిగి"అమ్మాయ్! రాధా!పదిహేనవ తేదీనాడు ముహూర్తంకూడా దివ్యంగా ఉంది. సరిగా పదిగంటలకు వైద్యశాలకు ప్రారంభోత్సవం జరగాలి"అంటూపంచాంగంలోని పేజీలను త్రిప్పసాగాడు."మేము అదే అనుకుంటున్నాం బాబాయ్! కాలం కూడా మనకు అనుకూలంగా ఉందన్న మాట"అంది రాధ తృప్తిగా నిట్టూరుస్తూ. "మంచిదమ్మా! అలాగే కానియ్" అంటూ శాస్త్రిగారు హరికృష్ణవైపు తిరిగి"కృష్ణయ్యా! చాలా రోజుల తర్వాత మనఊళ్ళో దవాఖానా ప్రారంభం కావడం నాకు సంతోషంగా ఉందోయ్. ఈ సత్కార్యానికినువ్వు కూడా ఈ అమ్మాయికి సహాయంచేయాలోయ్" అన్నాడు చనువుగా అతని భుజాన్ని చరుస్తూ "తప్పకుండా మరి మీద మాత్రం ఆ సభకు అధ్యక్షత వహించాలి" అన్నాడు హరికృష్ణ నవ్వుతూ. ఆమాటకు శాస్త్రిగారి మొములోని ముడుతపడ్డ చర్మం ఓమారు విచ్చుకుంది. లోతైన ఆ కండ్లలో ఆనందం నృత్యంగా కన్పించింది తప్పకుండా" అన్నాడాయన గంభీరంగా.

"మహా జనులారా! పురప్రముఖులారా! నేడు మన గ్రామంలో ఈ వైద్యశాల ప్రారంభం కావడం మనఅందరిఅదృష్టం. శ్రీ వెంకట్రామయ్యగారి స్మృతిన ఈవైద్యశాల ప్రారంభం కావడం నాకు చాలా

'ప్రసన్న భారత'కర్త

"కర్కశ హృదయంబుఁగన్నీరుగార్పజేయు
విషమ లందు వెన్నెల తీపి విత్తిపోవు
ప్రాత యింటికి పెంట్రి తొరణముగట్టు
అతి మహత్తర మీ కవితానుభూతి"

జ్ఞానముతోబాటు విజ్ఞానమందును, ఎదుస్నుతోబాటు వందనీయ కవితావిభూతి యందును తలపండిన కవిపర్యాలు 'రామరాట్కవులు' వీరి పూర్తిపేరు 'వాజపేయి యాజుల రామనుబ్బారాయ'లు. వీరెరుంగని సంస్థానము లేదు విద్వజ్జనప్రోత్సాహమందు కవులకు వెలిగిరి తమ జీవితమంతయు సారస్వతసేవలో గడుపుచున్నారు. నాటి సంస్థాన ప్రధానులు టందేటి కొమ్మైనది అయినను తగిన యాశయము అందదండలు లభించుచున్నను వాణిపై వారికిగల ప్రేమచే, భక్తిచే 'సారస్వత సేవను' మాతము విడిచిపెట్టలేదు తమ జీవితమునకు మెరుగులుదిద్ది సజీవను పథమందు కాలాగుటకాస్కారమైన 'కవితా సుందరి' నడెవరలక తమ కష్టజీవితమునందను కిమీయిముగనే దిద్ది తీర్చుచువచ్చిరి అటి విద్వద్గణములో రామ రాట్కవులొకరు. సంస్థాన పది దూరమైనను తమ సాహితీసేవను నిరర్థకముగ సాగించుచున్నారు. వీరు శతాధిక గ్రంథకర్తలు. పూర్వకవిపూజనము, భావివి పరిశీలనము సమకాలీన కవి మండలి సంభావనము. మొదలగు వానిలో జీవితమును గడపుచున్నారు. "స్నేహలతా కవితా సంపుటి" స్థాపించి గణనీయమైన సాహితీసేవ చేసిరి. తెలుగునాట ప్రతివాని గుండెలో నొక యొన్నదగిన మన్నుయగు 'నాలయము' గట్టుకొన్న సర్వశిరోధార్య సత్కవితా సంపదాఢ్యులగు తిరుపతి వేంకటకవుల కీతడసుగు శిష్యుడు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు 'తమ జీవితము కవితోద్దిష్టమని, తన భవమదాన తరించునని తలపోసిరి రాసు రాట్కవివర్యులను సిట్టులే తలపిరి. తమ ప్రసన్న భారతమందిటు సుకవివిధ-

మ॥ కవివర్యాంబుధిచుంబితిన్ సుకవితా
కార్యంబె నాన్యత్తి యి
బ్భవ మద్దానదరిద్రితంచు మిగులం
బ్రాగల్భ్యమేపారగా

(మిగతా 6వ పేజీలో)

ఇరివెంటి వేంకటరమణ

యుత్కృష్టరచనము 'ప్రసన్న భారతము' భారతము భారతీయ విజ్ఞాన సర్వస్వము సాహస్రాలయ ఉద్గ్రంథమైన కృష్ణద్వైపాయనులచే ప్రణీతమగుగ "జయ" యను పేర వ్రాయబడెను తదనంతరము 'భారత'మని వ్యవహరింపబడెను రెంటను మహాధర్మము కలదు. "యతోధర్మః తతో జయః" ధర్మము ననుసరించి జయముండును. "ధర్మము-జయము" ఈ రెండంశములపైనే ప్రకృతి ఇతివృత్తము తిరుగుచున్నది భారతము కర్మభూమి మన కర్తవ్యము ప్రత్యణువందును పరాంతతత్వమే విరాజిలుచున్నది అద్వితీయము-కర్మ యివి రెండు ప్రతివాని నోట వినిపించును 'అదివాని యుద్యమము-ఇది వాని కర్మ' ఖాయనగా కాంతి కాంతియందు రమించు వారు భారతులు కాంతి విజ్ఞాన సంయోగము. భారతీయులనగా 'విజ్ఞాన ధనులని' యర్థము. ఇక భారతము 'విజ్ఞాన ఖని' కాకుండునా అందుకే భారతము విజ్ఞాన సర్వస్వ మంటిని పూర్వ భారతీయుల చరిత్రయే "శ్రీమదాంధ్ర మహాభారతము" తెనుంగున మహాత్రితయ నిధులైన నన్నయ తిక్కన, ఎఱన లే నాడు భారతమును తెలుంగున దిద్ది తీర్చిరి. యానాటి నుండి "వనకలిగిన వనంబైన కవులెందరో, దెంద మానందము ననుభవించి, ఉనువిందగ కవులెందరో తనకన్నిట మార్గదర్శకు డైనాడని కవిగారు చెప్పుచున్నారు

ముదిమి తలనెత్కియు కొదమ తనదు
కొరతలుకలిగ పదికిరు జిగిలిగింగలిగిన వారి
కంటి నిండ్లు మాలాడు కొనుగోలుకై నాలుగువందలు నిచ్చిడి రూపేణా నన్నకారు అభివృద్ధిరంగ్ధనుంచిలిఖించును. అనగా రూపాయలు 100 అప్పులో రూపాయలు 25 నిచ్చిడిగా ఇవ్వబడును.

ఇంతవరకు అభివృద్ధి సంస్థవారు ఈ దిగువపేర్కొనబడిన విధముగా నన్నకారు రైతులకు ఋణముల మంజూరి నిమిత్తము సిఫారసు చెసి ఆయా సంబంధిత బ్యాంకులకు పంపబడినది.

1. క్రొత్త సేద్యపు బావుల త్రవ్వకము	690
2. పాతబావుల మరమ్మతు నిమిత్తం	798
3. ఆయిల్ ఇంజన్లు లేక కరెంటు మోటార్లు కొనుగోలు	818
4. భూమి అభివృద్ధి నిమిత్తము	20

ఇవిగాక ప్రతి గ్రామ పంచాయతీ వారికి 50 శాతము సబ్సిడి పద్ధతిపై ఒక స్ప్రేయరు మరియు ఒక మిస్ట్ బ్లోయరు కూడా యివ్వబడును.

బి) పేద రైతులు మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి కార్యక్రమముల క్రింద క్రొత్త బావిఒక్కంటికి రూపాయలు నాలుగు వేల చొప్పున 1,200 బావులకు మరియు ఆయిల్ ఇంజనులు మరియు కరెంటు మోటార్లు కొనుగోలు నిమిత్తము ఇంజను ఒక్కంటికి 4,000 రూపాయలు చొప్పున మొత్తము రూపాయలు 74 లక్షలు అంచనా వేయబడినది.

ఇట్టి కార్యక్రమము క్రింద ఇంతవరకు అభివృద్ధి సంస్థవారు ఈ దిగువ విధముగా పేదరైతులనుగుర్తించి సంబంధిత బ్యాంకులకు ఋణముల మంజూరిగురించి సిఫారసు చేస్తూ పంపబడినది.

1 క్రొత్త బావుల త్రవ్వకము నిమిత్తము.	319
2. పాత బావుల మరమ్మతు నిమిత్తము	37శ
3 ఆయిల్ ఇంజనులు లేక కరెంటు మోటార్ల నిమిత్తం	364
4. భూమి అభివృద్ధి నిమిత్తం	25

అభివృద్ధి సంస్థనుండి భారీ త్రవ్వకపు ఋణములేగాక మరియు ఆయిల్ ఇంజనులు లేక కరెంటు మోటార్లు కొనుగోలుపై 33 1/3 శాతము చొప్పున పేద రైతులకు సబ్సిడి ఇవ్వబడును.

ప్రాథమిక సహకార భూమి తనఖా బ్యాంకులకు సష్టపు హామీ క్రింద పంచిన అప్పులపై 3 శాతము సంస్థచే నొసంగబడును.

స్వల్పకాలపు ఋణములు:

విత్తనములు, ఎరువులు, క్రిమికీటక

(మిగతా 6వ పేజీలో)

నల్లగొండ జిల్లాలో వ్యవసాయ కూలీల అభివృద్ధి పథకం

ద్దేశంలోని పదుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు నన్నకారు రైతులు, వ్యవసాయకూలీలు, సమాజములో ఉన్న ఇతర బలహీనవర్గాలవారికి ఆర్థికస్థోమతను చేకూర్చి సామాజిక సంక్షేమమును కలించే నిమిత్తమై భారత ప్రభుత్వమువారు ఐదేపరకాన్ని వథకాలను రూపొందించియున్నారు. ఇందులో నన్నకారు రైతుల అభివృద్ధి పథకాలు, పేద రైతులు మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధిపథకాలు, గ్రామీణ అభివృద్ధిపనుల పథకాలను ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చును

భారత ప్రభుత్వము వారు నల్లగొండ జిల్లాకు నన్నకారు రైతులకు వ్యవసాయం లాభదాయకముగా యుండుటకు గాను రెండు పథకములు పంజూరు ఇచ్చియున్నారు. అందులో ఒకటి

1. నన్నకారు రైతుల అభివృద్ధి పథకము, మరియు

2. పేద రైతులు, వ్యవసాయ కూలీల మరియు గ్రామీణ పారిశ్రామికుల అభివృద్ధి పథకము.

ఇట్టి పథకములన్నియు 1973-74 వ సంవత్సరాంతమువరకు పూర్తిగా అమలు పెట్టవలసి యున్నది.

మొదటి పథకమునకు రూపాయలు ఒక టిన్నర కోట్ల మరియు రెండవ పథకమునకు రూపాయలు ఒక కోటి గ్రాంటు రూపేణా భారత ప్రభుత్వమువారు మంజూరి ఇచ్చియున్నారు.

"నల్లగొండ జిల్లా నన్నసారు రైతుల, పేద రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ" యనునది ఒక సంస్థ నవంబరునెల 1970 వ సంవత్సరములో పబ్లిక్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టముక్రింద రిజిస్టరు అయినది. ఈసంస్థ కార్యాలయము జిల్లా కేంద్రమైన నల్లగొండలో స్థాపించబడి నేటికి 10 మాసము లయినది.

ఈ సంస్థకు జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా, ప్రాజెక్టు ఆఫీసర్ కార్యదర్శి మరియు కోశాధిపతిగా, వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, జిల్లా పశుపోషకాధికారి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు, రాష్ట్ర భూమితనఖా బ్యాంకు ప్రతినిధి, భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖవారి ప్రతినిధి సభ్యులుగా ఉందురు. వీరుగాక సహకార కేంద్ర బ్యాంకుల ప్రతినిధులుకూడ సభ్యులుగా ఉందురు.

జిల్లా రెవెన్యూఅధికారి హోదాగల ఒక ఐ. ఎ. యస్ ఆఫీసర్ ప్రాజెక్టుఅధికారిగా మరియు ముగ్గురు అసిస్టెంటు ప్రాజెక్టు అధికారులుగా సహకార శాఖ, వ్యవసాయశాఖ, పశుపోషణ శాఖలనుండివనిచేయుచున్నారు.

ఈ సంస్థ నన్నకారు రైతుల అభివృద్ధి పథకములను రామన్నపేట, నల్లగొండ మరియు సూర్యాపేట తాలూకాలలోను మరియు పేదరైతుల వ్యవసాయ కూలీల అభివృద్ధి పథకములను భువనగిరి, రామన్నపేట, మరియు నల్లగొండ తాలూకాలలోను అమలుపరచుచున్నది ఐదు ఎకరాలనుండి పది ఎకరాలవరకు మెట్టభూమి లేదా 2½ ఎకరాలనుండి 5 ఎకరాల మాగాణి భూమి వున్న రైతులు నన్నకారు రైతులుగా మరియు 2 ఎకరాలనుండి 5 ఎకరాలమెట్టభూమి లేదా 2½ ఎకరముల ఒక ఎకరము మధ్య మాగాణిభూమి వున్నవారు పేద రైతులుగా మరియు అంతకు తక్కువ భూములు వున్నవారు వ్యవసాయ కూలీలుగా పరిగణింపబడుదురు. ఇట్టి రైతులు దాదాపు 70 వేల వరకు ప్రాజెక్టు ప్రాంతములో యున్నారు.

ఈ దిగువ పేర్కొనబడిన పథకములు పైన పేర్కొనబడిన రైతుల అభివృద్ధి గురించి సంస్థచే చేపట్టబడినవి.

1. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమములు:-

నన్నకారు రైతులు, పేద రైతులు మరియు వ్యవసాయకూలీల వ్యవసాయాభివృద్ధికిగాను రకరకాల కార్యక్రమములు చేపట్టబడినవి అవి ఈ దిగువ పేర్కొనబడినవి

1. దీర్ఘకాలిక మరియు మధ్యకాలిక ఋణములు

సేద్యపు బావులు త్రవ్వుటకు, వున్న బావులు మరమత్తు అనగా విస్తీర్ణము చేయుట, లోతు చేయుట మరియు రాయి కట్టుట మరియు కరెంటు మోటార్లు ఆయిల్ ఇంజన్లు కొనేందుకుగాను దీర్ఘ కాలపు ఋణములు నన్నకారు రైతులు మరియు పేదరైతులకు యివ్వింపబడుచున్నవి. ఇట్టి దీర్ఘకాలిక ఋణములు సహకార భూమి తనఖా బ్యాంకులు మరియు యితరరిజిష్టర్డు బ్యాంకులు ఒసగుచున్నవి.

ఎ) నన్నకారు రైతుల పథకములో 1,300 కొత్తబావులు త్రవ్వుటకు బావి ఒక్కింటికి రూపాయలు 3,000 చొప్పున, 3,000 పాత బావుల మరమత్తుకు బావి ఒక్కింటికి రూపాయలు 2,000 చొప్పున 4,000 ఎలక్ట్రిక్ మోటార్లు లేక ఆయిల్ యింజనుల కొనుగోలు చేయుటకు గాను మొత్తము 1 కోటి 20 లక్షల రూపాయల కావలసి వున్నదని అంచనా వేయబడినది. ఇందులో కొత్త బావులకై మరియు ఆయిల్ యింజనులకు లేక కరెంటు మోటార్లు కొనుగోలుకై నాలుగువందలు నిచ్చిడి రూపేణా నన్నకారు అభివృద్ధిరంగ్ధనుంచిలిఖించును. అనగా రూపాయలు 100 అప్పులో రూపాయలు 25 నిచ్చిడిగా ఇవ్వబడును.

ఇంతవరకు అభివృద్ధి సంస్థవారు ఈ దిగువపేర్కొనబడిన విధముగా నన్నకారు రైతులకు ఋణముల మంజూరి నిమిత్తము సిఫారసు చెసి ఆయా సంబంధిత బ్యాంకులకు పంపబడినది.

1. క్రొత్త సేద్యపు బావుల త్రవ్వకము	690
2. పాతబావుల మరమ్మతు నిమిత్తం	798
3. ఆయిల్ ఇంజన్లు లేక కరెంటు మోటార్లు కొనుగోలు	818
4. భూమి అభివృద్ధి నిమిత్తము	20

ఇవిగాక ప్రతి గ్రామ పంచాయతీ వారికి 50 శాతము సబ్సిడి పద్ధతిపై ఒక స్ప్రేయరు మరియు ఒక మిస్ట్ బ్లోయరు కూడా యివ్వబడును.

బి) పేద రైతులు మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి కార్యక్రమముల క్రింద క్రొత్త బావిఒక్కంటికి రూపాయలు నాలుగు వేల చొప్పున 1,200 బావులకు మరియు ఆయిల్ ఇంజనులు మరియు కరెంటు మోటార్లు కొనుగోలు నిమిత్తము ఇంజను ఒక్కంటికి 4,000 రూపాయలు చొప్పున మొత్తము రూపాయలు 74 లక్షలు అంచనా వేయబడినది.

ఇట్టి కార్యక్రమము క్రింద ఇంతవరకు అభివృద్ధి సంస్థవారు ఈ దిగువ విధముగా పేదరైతులనుగుర్తించి సంబంధిత బ్యాంకులకు ఋణముల మంజూరిగురించి సిఫారసు చేస్తూ పంపబడినది.

1 క్రొత్త బావుల త్రవ్వకము నిమిత్తము.	319
2. పాత బావుల మరమ్మతు నిమిత్తము	37శ
3 ఆయిల్ ఇంజనులు లేక కరెంటు మోటార్ల నిమిత్తం	364
4. భూమి అభివృద్ధి నిమిత్తం	25

అభివృద్ధి సంస్థనుండి భారీ త్రవ్వకపు ఋణములేగాక మరియు ఆయిల్ ఇంజనులు లేక కరెంటు మోటార్లు కొనుగోలుపై 33 1/3 శాతము చొప్పున పేద రైతులకు సబ్సిడి ఇవ్వబడును.

ప్రాథమిక సహకార భూమి తనఖా బ్యాంకులకు సష్టపు హామీ క్రింద పంచిన అప్పులపై 3 శాతము సంస్థచే నొసంగబడును.

స్వల్పకాలపు ఋణములు:

విత్తనములు, ఎరువులు, క్రిమికీటక

(మిగతా 6వ పేజీలో)

పి. వి. ఆర్. కె. ప్రసాద్

ప్రాజెక్టు ఆఫీసర్

గొంతుక బాధ?

సైఫాయిడ్స్ మీ గొంతు బాధను తొలగించి ఉపశమనం కల్గిస్తాయి. మీ నోటిని తాజాపరుస్తాయి.

సైఫాయిడ్స్ మీగ క్రాగినందువల్ల, పాట పాడినందువల్ల లేక మాట్లాడినందువల్ల పొడి అరిపోయి నున ఏర్పడిన గొంతులకు చమ్మదనం కల్గించి ఉపశమనం చేకూర్చుతాయి. మీ గొంతులో గురగుర బయలుదేరినప్పుడల్

వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ

(8వ పేజీ తరువాయి)

సంవత్సరక మందులు కొనుగోలు చేసేందుకు స్వల్పకాలపు అప్పులిస్తారు. వ్యవసాయశాఖవారి అంచనామేరకు ఒక ఎకరపు తరిభూమికి రూపాయలు 150 చొప్పున అవసరముండును. సన్నకారు రైతులు, పేదరైతులు, వ్యవసాయకూలీల పథకములు అమలుజరుపు ప్రాంతములో వీరి స్వల్పకాలపు అప్పుల అవసరము 2.25 రూపాయలు 4,50,35,000 అంచనావేయబడినది.

ఇట్టి స్వల్పకాలపు అప్పులనుస్థానిక కేంద్ర సహకార బ్యాంకు ద్వారా మరియు భువనగిరిలోని కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు ఇప్పించబడును. ఇట్టి అప్పులు సన్నకారు మరియు పేద రైతులకు గ్రామీణ సహకార పరపతి సంఘములు పంపిణీ చేయబడుతున్నవి. ఇంత వరకు 7,200 సన్నకారు రైతులకు మరియు 5,611 పేద రైతులకు స్వల్పకాలపు అప్పుల గురించి సిఫారసుచేస్తూ సంబంధిత సహకార కేంద్రబ్యాంకులకు పంపబడినవి. 1971వ సంవత్సరపు ఖరీఫ్‌పంటకు సన్నకారు రైతులకు రూపాయలు 9,45,000 స్వల్పకాలపు అప్పులక్రింద పంపిణీచేయడము జరిగినది. ఇంతవరకు 5649 సన్నకారు రైతులు మరియు 3899 పేదరైతులు ఈ పథకముక్రింద 63 సహకార పరపతి సంఘములలో సూతన సభ్యులుగా చేరినారు.

ఈ పథకము క్రింద సన్నకారు మరియు పేదరైతులు గ్రామీణపరపతి సహకార సంఘములలో సభ్యులుగా చేరుటకుగాను అభివృద్ధిసంస్థనుండి వాటాధనముకూడా ఋణముగా ఇవ్వబడుచున్నది. ఇట్టి వాటాధనము ఋణము క్రింద రూపాయలు 10,000 మంజూరి చేయబడినవి. దాదాపు రెండు వేల మంది సన్నకారు రైతులకు వాటాధన ఋణములు మంజూరుచేయుట జరిగినది.

2. పశుపోషణ కార్యక్రమములు:

ఎ. పాడిపశువులు:

భువనగిరి, రామన్నపేట తాలూకాలలో పశుపోషణ పాలనరపరా పథకము మరియు పశుసంగణాభివృద్ధి కార్యక్రమములు అమలులోయున్నవి. వాణిజ్యబ్యాంకులుముఖ్యంగా కెనరా బ్యాంకు, భువనగిరి బ్రాంచిద్వారా, సెంట్రల్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మరియు స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాదువారున్వంతహామీ మీద పాడిపశువులు కొనేందుకు అభివృద్ధిసంస్థ వారు సిఫారసుచేసిన సన్నకారు మరియు పేదరైతులకు అప్పును మంజూరు చేయుచున్నారు. నల్లగొండతాలూకాచిట్యాలా గ్రామములో పాలశీతల మరియు సేకరణ కేంద్రము స్థాపించబడినది. మరియు ఇదే విధంగా సూర్యాపేటలోకూడా ఒకపాలశీతల కేంద్రనిర్మాణము ప్రారంభింపబడినది. ఈ కేంద్రాల ఆధారంగా గ్రామాలలో పాలసరఫరా సంఘములు ఏర్పాటు చేయబడును.

కనీసము 2,000 సన్నకారురైతులు మరియు 1,000 పేదరైతులు 1,000 వ్యవసాయకూలీలకు పాడిపశువులను ఇవ్వాలని నిర్ణయించడమయినది. పశువులను కొనేందుకు కావలసినమొత్తము అప్పుగా వాణిజ్య బ్యాంకులనుండి ఇవ్వబడును. ఇందులో 4వ భాగము ఈ సంస్థనుండి సబ్సిడిగా ఇవ్వబడును. ఇందుకుగాను సన్నకారు రైతులకు రూపాయలు 30 లక్షలు ఖర్చగునని మరియు పేదరైతులు వ్యవసాయకూలీలకు రూపాయలు 30 లక్షలు ఖర్చగునని అంచనా వేయబడినది.

పశుగ్రాసము కొరకు క్రొత్తరకమైన నేసియర్, పాలామొదలగు పచ్చిగ్రాసము ఒకవెయ్యి ఎకరములలో వేయుటకు తీర్మానించనైనది. ఇందుకు 1½ లక్షల రూపాయలు అప్పుగా రైతులనుఇవ్వబడును.

ఇంతవరకు ఏజన్సీవారు ఈ దిగువ విధముగా రైతులకు గుర్తించి వారికి పాడిపశువుల అప్పుల మంజూరినిమిత్తము సిఫారసుచేసి సంబంధిత బ్యాంకు వారికి పంపనైనది.

1 సన్నకారు రైతుల పథకము క్రింద 106 సన్నకారురైతులు.

2. పేదరైతులు మరియు వ్యవసాయ కూలీల క్రింద 982 పేదరైతుల వ్యవసాయ కూలీల అప్పులకొరకు సిఫారసు చేసియున్నారు.

బి. కోళ్ళ పెంపకము.

ఇంకరెండున్నరసంవత్సరములకాలము యనగా 1973-74 సంవత్సరాంతము వరకు దాదాపు 1,000 మంది సన్నకారు రైతులకు, 1,000 మంది పేదరైతులకు మరియు 1,000 మంది వ్యవసాయ కూలీలకు కోళ్ళ పెంపకము లాభదాయకముగా వుండేందుకు వీలుగా కోళ్ళ పెంపకమునకు కావలసిన ఏర్పాట్లు చేయబడినవి. ఒక్కొక్క రైతుకు రు. 500 అప్పు రూపేణా ఇవ్వబడును. ఇట్టిఅప్పులనుపాక నిర్మించుటకు మరియు 3 నుండి 6 మాసముల 50 కోడిపిల్లలను ఖరీదు చేయుటకు ఇవ్వబడును. మొత్తముమీద రు. 15 లక్షలు ఖర్చు అగునని అంచనా వేయబడినది.

సి) బాతులు

ఈ జిల్లాలో బాతుల పెంపకముకూడా కలదు. ఈ పథకముక్రింద 1,000 మంది సన్నకారు రైతులకు రైతు ఒక్కింటికి 100 బాతులు ఖరీదు చేయుటకుగాను రు. 1,000 అప్పుగా ఇప్పించే ఏర్పాట్లుగలవు. గ్రుడ్ల అమ్మకముద్వారా ఇట్టి అప్పును తీర్చే ఏర్పాటు చేయబడును.

డి) గొర్రెల పెంపకము.

గొర్రెల పెంపకమునకు 1,000 మంది సన్నకారు రైతులకు 500 పేద రైతులకు మరియు 1,000 వ్యవసాయ కూలీలకు అప్పులు ఇప్పించబడును రైతొక్కింటికి ఒక నెల్లూరు పొటేలు మరియు గొర్రెలు ఇచ్చుటకు నిర్ణయించనైనది. ఇందుకు రు. 39,25,000 అవసరమని అంచనా వేయబడినది ఇట్టి అప్పులో 4వ భాగము సబ్సిడిగా ఇవ్వబడును ఇట్టి అప్పులు వాణిజ్య బ్యాంకులు మరియు సహకార కేంద్ర బ్యాంకులద్వారా ఇప్పించబడును.

అయితే కోళ్ళ పెంపకము బాతుల పెంపకము మరియు గొర్రెల పెంపకపు పథకములు ఈ సంవత్సరము అమలులో పెట్టలేదు.

4 గ్రామీణ పారిశ్రామికులు:

గ్రామీణ పారిశ్రామికుల అభివృద్ధికిమొత్తము రు 10 లక్షలు సన్నకారు రైతులు మరియు పేద రైతుల వ్యవసాయ కూలీల పథకము క్రింద కేటాయింపబడినవి. గ్రామీణులలో నివసించు పేద కమ్మరి, వడ్రంగి, తాలు పరిశ్రమలలో పనిచేయు పారిశ్రామికులకు మరియు కరెంటు మోటార్లు మరియు ఆయిల్ ఇంజనులు మరమత్తుచేయు మెకానిక్కులకు పనిముట్లు కొనుగోలుకు చిన్న వర్కుషాపులు తెరచుటకు తగిన అప్పులు మంజూరు చేయబడును

4. గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమము మరియు సన్నకారురైతుల అభివృద్ధి పథకములు:

సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ 4,000 సన్నకారు రైతులకు, మరియు 1,900 పేద రైతులకు వారి వారి సేద్యపు బావులకు కరెంటు మోటార్లు అమర్చుకొనుటకు సహాయమొసంగ ప్రతిపాదించినది. ఇట్టి కార్యక్రమముక్రింద ఈ దిగువ పథకములు చేపట్టబడినవి.

ఎ) కెనరా బ్యాంకు - పేమెన్స్ పథకము

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థవారు 41 గ్రామములకు స్వచ్ఛంద అప్పుల నొసంగు పద్ధతిపై వాలంటరీ లోన్ కంట్రిబ్యూషన్ స్కీము విద్యుదీకరణ జరుగుతున్నది. 2,000 సేద్యపు బావులకు విద్యుతు సరఫరా నొసగబడును. విద్యుత్ సరఫరా నొసగబడు రైతుల పేర్ల జాబితా విద్యుతు సంస్థవారు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థకు పంపియున్నారు. అందులోనుండి 286 సన్నకారు రైతులకు మరియు 65 పేద రైతులకు కెనరా బ్యాంకు వారి పథకము క్రింద కరెంటు మోటార్లు మంజూరి ఇప్పబడినవి. కరెంటు మోటార్లు వారివారి బావులపై అమర్చు కార్యక్రమము అమలు జరుగుచున్నది.

బి. తెలంగాణా ప్రాంతీయ సంఘనిధులతో విద్యుద్దీకరణ:

తెలంగాణా ప్రాంతీయ సంఘనిధుల నుండి విద్యుద్దీకరణ జరిగిన గ్రామములలో అప్పులపట్టినికారణములవలన సన్నకారు రైతులు మరియు చిన్నరైతులు కరెంటు మోటార్లు కొనలేక పోవుచున్నారు.

పైపథకము క్రింద 36 గ్రామములు 1969-70 సంవత్సరములో మరియు 34 గ్రామములు 1970-71వ సంవత్సరములో విద్యుద్దీకరణ గావింపబడినవి. అట్టి గ్రామములలో ఈ సంస్థవారు 10 గ్రామములందు గుర్తింపు పనిపూర్తి చేసారు. మిగతా గ్రామములలో పనిపూర్తి చేయుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఇటువంటి గ్రామములన్నింటిలోను అందరు సన్నకారు రైతులకు, చిన్నరైతులకు మోటార్లుకొనుటకు ఈ సంవత్సరాంతము వరకు అప్పులు మంజూరుచేయబడును.

సి. సాధారణ పథకములో విద్యుద్దీకరణ:

సాధారణ కార్యక్రమము క్రింద విద్యుద్దీకరణ పొందిన గ్రామములలో చాలా మంది సన్నకారు రైతులు మరియు పేదరైతులు కరెంటు మోటార్లు లేకుండా యున్నారు. అటి గ్రామముల జాబితా ఒకటి విద్యుతు సంస్థనుండి సేకరింపబడి సన్నకారురైతుల మరియు పేదరైతుల గుర్తింపు కార్యక్రమము జరుగుచున్నది. ఇట్లు గుర్తింపబడిన రైతుల జాబితాలను సర్వే మరియు విద్యుత సరఫరా నిమిత్తము విద్యుతుసంస్థ వారికి పంపబడుచున్నవి విద్యుతు సంస్థవారు అంగీకరించిన రైతులకు కరెంటు మోటారు నిమిత్తము ఋణములు మంజూరి ఇప్పించి ఏర్పాట్లు చేయబడును.

డి. భువనగిరి తాలూకాలో క్లస్టర్ పథకం:

భువనగిరి తాలూకాలో పేద రైతులు మరియు వ్యవసాయకూలీల అభివృద్ధి కార్యక్రమములు మాత్రమే అమలులో ఉన్నవి ఇట్టి క్లస్టర్ పథకముక్రింద 8 గ్రామములు విద్యుద్దీకరింపబడినవి. మరియు 8 గ్రామములలోని పేద రైతులు మరియు వ్యవసాయ కూలీలను గుర్తింపు కార్యక్రమము పూర్తిచేసి కరెంటు మోటార్ల నిమిత్తము సంబంధిత బ్యాంకులకు సిఫారస్‌చేసి పంపనైనది. మిగిలిన గ్రామములలో విద్యుద్దీకరణ కార్యక్రమము పూర్తిఅయినతర్వాత పథకములు అమలుపరచబడును.

5. ఆర్థిక సంస్థలు:

సన్నకారు మరియు పేద రైతుల వ్యవసాయ కూలీల అభివృద్ధి కార్యక్రమములను ఈ దిగువ ఆర్థిక సంస్థలు చేపట్టినవి.

ఎ) సహకార కేంద్ర బ్యాంకులు :-

ఈ జిల్లాలో 2సహకారకేంద్రబ్యాంకులు కలవు. ఒకటి నల్లగొండలో మరియొకటి భువనగిరిలో యున్నవి. ఇట్టి బ్యాంకులు రైతులకు స్వల్పకాలపు మరియు మధ్యకాలపు అప్పులుఇచ్చుచున్నవి. ఈబ్యాంకులు టిష్టముగా పనిచేసి ఋణములుఇచ్చుటకు గాను రూ. 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం వారు మరియు అభివృద్ధి సంస్థవారు వాటాధనంక్రింద మంజూరి ఇచ్చియున్నారు.

బి. సహకార భూమితనఖా బ్యాంకులు-

ఈ పథకములు పనిచేయు ప్రాంతంలో 4 భూమి తనఖా బ్యాంకులు కలవు. ఇవి బ్యాంకులు రైతులకు దీర్ఘకాల ఋణములు నూతన బావుల త్రవ్వకమునకు, పాడి బావుల మరమ్మతుకు ఆయిల్ ఇంజనులు మరియు కరెంటు మోటార్ల కొనుగోలుకు మరియు భూమి అభివృద్ధికిగాను అప్పులు ఇచ్చుచున్నవి.

సి. వాణిజ్య బ్యాంకులు:-

1. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌వారి నాలుగు బ్రాంచీలు తాలూకా పట్టణములలో మరియు ఐదు బ్రాంచీలు గ్రామములయందు పనిచేయుచున్నవి. ఇవిగాక సూర్యాపేట తాలూకాలో ఒక ఎక్స్‌టెన్షన్ బ్రాంచి కూడా ఏర్పాటు చేయబడుచున్నది. ఈ బ్యాంకులు కూడా అన్ని రకముల పథకములకు ఋణములొసగుటకు అంగీకరించినవి. సూర్యాపేట ఎక్స్‌టెన్షన్ బ్రాంచి క్రింద 25 గ్రామములలోని సన్నకారు రైతులకు అన్నిరకములఅప్పులు మంజూరు చేయించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

2. కెనరాబ్యాంకు వారియొక్క ఒక బ్రాంచి భువనగిరిలో ఏర్పాటుచేయబడినది. ఈ బ్రాంచివారు ప్రస్తుతం 10 మైళ్ళచుట్టు పరిధిలోనే పనిచేయుచున్నారు. సన్నకారు రైతుల పథకములలో పాడి పశువులు మరియు కరెంటు మోటార్లకు ఋణములు ఇచ్చుచున్నారు

చిట్యాల గ్రామంలో కెనరాబ్యాంకుకు మరియొక బ్రాంచి ఏర్పాటు చేయుటకు మంజూరు లభించినది. మరియు నల్లగొండలో గూడ ఏర్పాటు చేయుటకు సర్వే జరుగుచున్నది

3. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తమ యాదగిరిగుట్ట బ్రాంచిద్వారాఈ పథకములకు ఋణము ఇచ్చుటకు అంగీకరించినారు.

6. కార్యక్రమముల నిర్వహణ మరియు అమలుపరచుట:-

ప్రస్తుతం ప్రాజెక్టు ఆఫీసర్ మరియు ముగ్గురు అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్‌లు గ్రామములకు వెళ్ళి రెవెన్యూశాఖవారి సహకారముతో సన్నకారు రైతులను, పేద రైతులను మరియు వ్యవసాయ కూలీలను గుర్తించి వారివారి అవసరములను గుర్తించి వారిని సమోదుచేసిన తదుపరి సంబంధిత బ్యాంకులకు జాబితాలను పంపించడం జరుగుతున్నది.

ప్రతియొక్క కార్యక్రమంక్రింద నిర్వహణ నిమిత్తం విషయ నిర్వహణసమితులు ఏర్పాటు చేయబడినవి. ఉదాహరణకు:

1. పశుపోషణ కార్యక్రమములు:- పశుపోషణ నిర్వహణ కమిటీ.

2. వ్యవసాయ కార్యక్రమములు:- వ్యవసాయ నిర్వహణ కమిటీ.

3. ఆర్థిక వనరుల కార్యక్రమములు:- ఆర్థిక వనరుల నిర్వహణ కమిటీ.

పైన పేర్కొనబడిన కమిటీలద్వారా కార్యక్రమములు అమలు జేయుట మరియు పర్యవేక్షణ కూడా జరుగును సిఫారసు చేయబడిన రైతులకు అప్పులు మంజూరై పంపిణీయగు వరకుగూడ ఈ కార్యాలయం నుండి సంప్రదింపులు జరుపబడును.

జిల్లా స్థాయిలోకూడా ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగినది. ఇందులోజిల్లా కలెక్టరు అధ్యక్షులుగా వ్యవహరింతురు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, సంబంధిత జిల్లా అధికారులు మరియు ఆర్థిక సంస్థల ప్రతినిధులుపాల్గొందురు. ఈ పథకం కిందకు వచ్చు రైతులకు ఏ ఆపీసునకుపోనవసరం లేకుండగనే అతని ఇంటివద్దనే అప్పుపట్టు నటుల ఏర్పాటు చేయనైనది.

ప్రతి రైతునకు వ్యవసాయం లాభదాయకమగునట్లు విడివిడిగా పథకములు వ్యవసాయశాఖవారిచే తయారుచేయబడును. ఈ పథకములకు అనుగుణ్యంగా అప్పులు మంజూరుచేసి మూడు సంవత్సరముల కాలములో 50 వేల సన్నకారు రైతు కుటుంబములు, 20 వేల పేదరైతు, వ్యవసాయ కూలీల కుటుంబములను ఆర్థిక స్తోమతగల కుటుంబములుగా చేయుటయే ఈ నల్లగొండ జిల్లా సన్నకారు రైతుల, పేదరైతుల, వ్యవసాయ కూలీల అభివృద్ధి పథకముల యొక్క ఆశయము. ఈ పథకవివిధ పథకములద్వారా 166 గ్రామములలో దాదాపు 19వేలమంది సన్నకారు రైతులను మరియు 10వేలపేదరైతులను, వ్యవసాయకూలీలను గుర్తింపు చేయుట జరిగినది. దాదాపు 5వేల మంది రైతులకు అప్పులు మంజూరు చేయుట జరిగినది.

35సం॥ అనుభవం
నరి బీజము బుడ్డలు బీజకుళ్ళు
మొదలగు వాడులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
ప్రముఖులకు: త్రండ్ కో అనుపత్రి
గౌరిగూడ సంయ బస్ డిపో ఎదుట, రామ్‌కుందర్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

వెంటనే రావలెను

(1) ట్రాన్స్‌పోర్ట్ రంగంలో 3 సంవత్సరాల అనుభవం కలిగిన ఒక మేనేజర్.

(2) అనుభవంగల ట్రాన్స్ పోర్ట్ వ్యవహారం చేయగల ఏజంట్లు.

(3) దిగుపతెలిపిన ప్రదేశాల్లో ట్రాన్స్ పోర్ట్ ఏజన్సీకి ఏజంట్లు స్థానిక ఏజంట్లకు ప్రాముఖ్యం మెదక్, సిద్దిపేట, కరీంనగర్ యెల్లారెడ్డి, కోరట్ల,ఆదిలాబాద్, వరంగల్. నియమ నిబంధనలకు సంప్రదించండి.

అజంత ట్రాన్స్‌పోర్ట్
(రిజిష్టర్డ్)
గోషామహల్ స్టేడియం ఎదుట
హైదరాబాద్ (ఆ.ప్ర)

(Khan & Sons)

శ్రీ పురుషులారా!
సెక్స్ సమస్యల
గురించి విచారించు చున్నారా!



నూతన యౌవ్వనం, ఉత్సాహం, శక్తి, జీవితానికి వెంటనే సంప్రదించండి:
డాక్టర్ ఎమ్.హెచ్. ఖోఖర్
(సెక్స్ లయోజిస్ట్)
ప్రైవేటు జబ్బులకు ప్రత్యేక చికిత్స.
నరాల బలహీనత, అశక్తత, వీర్యనష్టం మొదలగు దీర్ఘకాలిక వ్యాధులకు ఇంజక్షన్లు, ఆపరేషన్ లేకుండా శాస్త్రీయ సాధనాల ద్వారా అమెరికన్ మిషన్లచే చికిత్స చేయబడును.
వేళలు: ఉ: 8-00 1-00 గంట
సా॥ 4-00 9-00 గం.
ఆదివారం తెరచి వుంటుంది.
ఖోఖర్ డిస్పెన్సరీ
మొదటి అంతస్తు
నారాయణగూడ, దీపక్‌ఘుహల్ ఎదుట
హైదరాబాద్ (ఆ. ప్ర)

(Khan & Sons)

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి:-
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భపోషణకు, సుఖప్రసవమునకు
గర్భరక్షిక
జీవిత్లకు, మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్య శొంఠి
68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు.14
ఏజెంటు
(సీతారామ్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్:)
విజయవాడ

మంచిరుచి, ఎరిపు త్రిమైన
గోపాల్
జాఫ్రాని పత్తి



హరిచంద్ శ్రీ గోపాలు

ఆమోదిత స్టాకిస్టులు:
మెసర్స్: ఛాలియా స్టోర్స్
సుల్తాన్‌బజార్, హైదరాబాద్.
మెసర్స్: రాయల్ ఛాలియా స్టోర్స్
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.

స్వరాజ్యం

(8వ పేజీ తరువాయి)

గారు హర్షధ్వానాల మధ్య ప్రసంగాన్ని ముగించి తన స్థానంలో కూర్చున్నారు.

"ఇప్పుడుడాక్టర్ రాధాదేవిగారు మాట్లాడుతారు"

డాక్టర్ రాధాదేవినవ్వుతూలేచింది. సభకు నిండుగా నమస్కరించింది "గ్రామ పెద్దలకు, ప్రజలకు నా నమస్కారాలు; ఈ ఊళ్ళో హాస్పిటల్ నెలకొల్పడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇక్కడి పౌరజీవనం ఇక్కడి వాతావరణం నన్ను ముగ్ధురాలినిగా చేస్తున్నాయి. మీకు నాశక్తివంచన లేకుండా సేవచేయగలనని తెల్పుకుంటున్నాను" సభికుల కండ్లలో ఆనందంచోటు చేసుకుంది. చప్పట్లు హోరుమోగాయి.

"శ్రీ శాస్త్రిగారు చెప్పినట్లుగా పూజ్యులు శ్రీవెంకట్రామయ్యగారి స్మృతిన ఈహాస్పిటల్ ప్రారంభం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఆయన మనకుతండ్రి లాంటివారు"ఈమాట అన్నప్పుడు ఆమె కండ్లలో నీళ్ళుతిరిగాయి."వెంకట్రామయ్య గారి జీవిత గాథను నేను సంపూర్ణంగా చదివాను ఆయనసిద్ధాంతాలు ఆశయాలు నన్ను కదలించాయి. ఈ మహనీయుని సిద్ధాంతాలతో నా జీవితాన్ని కొనసాగించాలని నా ఆకాంక్ష. అందుకే ఎన్ని కష్టాలనైనా సహించి ఈ ప్రాంతం చేరుకున్నాను నాకు తెలుసు. వెంకట్రామయ్య గారికి ఈ ప్రాంతం - ఈప్రజలు ఎంతో ఇష్టమైన చారాని ఆయన తన డైరీలో ఈ ప్రాంతాన్ని ఎంతో అపురూపంగా చిత్రించుకున్నారు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొద్దిరోజుల తర్వాత ఆయన ఈ గ్రామాన్ని పూర్తిగా తిరిగి-తన డైరీలో "ఆంగ్లేయులు ఈ గ్రామంలోని పురాతన సంస్కృతిని సమూలనం చేయాలని ప్రయత్నించారు కానీ ఇక్కడి శిల్ప సంపదను ప్రకృతి సంపదను చెరపలేకపోయారు. ఇప్పుడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. నేడు శ్రీవెంకటేశ్వరుని ఆలయంలో ఆకుపచ్చ తోరణాలు ఊగుతున్నాయి. ఇంకో ఇరవై ఏండ్లలో ఈ గ్రామం ఏలా మారుతుందో? ఈ ఊరే నాకు గొప్ప పండుగలా ఉంది"అని రాసుకున్నారు. కానీ ఇప్పుడు జరిగిందేమిటి? స్వాతంత్ర్యంవచ్చి ఇరవై నాలుగు సంవత్సరాలైనా ఈ గ్రామం అభివృద్ధి చెందలేదు. నాలుగు మూలలా దారిద్ర్యం తాండవిస్తోంది. సామాన్య ప్రజలకు న్యాయం చేకూరటం లేదు. ధనవంతులు మాత్రం భవనాలు నిర్మించుకొని సుఖాలలో తేలిపోతున్నారు"అనిఆమె కఠినంగాఅంది. ఈ మాట విని దూరాన ఓఅరుగుమీదకూర్చుని దర్జాగా చుట్టకాల్చుకుంటున్న కరణంగారు అదిరిపడ్డారు. కోపంగా చేతికర్రను నేలపై చరచి లేచి నిలబడి "ఏం అమ్మాయీ? ఏమిటా మాటలు? ధనవంతులు, బీదవంతులు అంటూ వర్గభేదాన్ని సృష్టించి ఎందుకుఈఅమాయక ప్రజలను రెచ్చగొడ్తావ్? మనది సోషలిస్టు దేశమని తెలీదూ" అంటూ గొంతెత్తి అరిచాడు. వెంటనే ఆన యప్పకక్కనే ఉన్న కెట్టిగారు "విప్లవం! విప్లవం!"అంటూ అరిచాడు. సభలో ఉన్న హరికృష్ణకు పట్టు మండింది. లేచి కోపంగా పిడికిళ్ళు బిగించుకొని "కరణంగారూ! మీరు అనవసరంగా నోరు పారేసుకోకండి మీరు"... మధ్యలోనే ఆమె కల్పించుకొని "హరికృష్ణగారూ! ప్లీజ్! మీరు ఊరుకోండి" అంటూ అభ్యర్థించింది హరికృష్ణతాత్కాలికంగా కూర్చున్నాడు. ప్రేక్షకులంతా ఆ సంఘటనను విచిత్రంగా చూస్తున్నారు కరణం గారు వెకిలిగా నవ్వుతూ "నేను ఆ అమ్మాయిని అంటే నీ కెందుకయ్యారోషం? నీకెందుకు? అన్నాడు "నీ కెందుకు?" అన్న పదం పత్తి పత్తి పలుకుతూ ఆమె మాత్రం ఏ మాత్రం చలించలేదు. ధృఢ స్వరంతో "చలపతిరావు గారూ! మీకేమైనా అభిప్రాయాలు ఉద్దేశ్యాలు ఉంటే వాటిని సభాముఖంగా చెప్పవచ్చు. అక్కడ నిలబడి ఖాదించటం బాగుంద దసుటుంటా" అంది. ఈ మాట వినగానే ఆ అవకాశం కోసమే ఎదురు చూస్తున్నట్లుగా చలపతిరావుగారు నేల

(మిగతా 6 వ పేజీలో)

GOOD YEAR
గుడ్ ఇయర్ నుంచి క్రొత్తది
హై-మైలర్ జి8

రహదారిపైన అమితదార్ఢ్యంగల రబ్బరు;
బరువు క్రింద అధిక బలం!

క్రొత్త తెలివైన నెరియల్ ట్రెడ్ డిజైన్...బరువులవలన కారుడు నిరోధక శక్తి అరిగిపోతుంది...రాళ్ళ ఇరికి, నిలవటం జరుగనీయదు. క్రొత్త వర్తులపు షోల్డర్, వెడల్పైన ట్రెడ్‌తో, దీర్ఘకాలం వరివమానంగా పనిచేయనిస్తుంది...గమనాన్ని వెంపొందించటం, ఎటు త్రిప్పితే త్వరగా అటువైపుకు తిరుగ గలది, అన్ని రకాల పరిస్థితులలో, గరిష్ఠమైన కంట్రోల్ లభింపచేస్తుంది. క్రొత్త బరువు-రిబ్‌ల ట్రెడ్ నమూనా...స్థిరత్వం కల్పిస్తుంది...అధిక అరుగుదలను అరికడుతుంది.

క్రొత్త వెడల్పుగల షోల్డర్ రిబ్, వెల్పలమ వస్థానాలను తొలగిస్తుంది.

పైగా గుడ్ ఇయర్ ప్రత్యేకమైన కార్డ్ బాడీ (బరువును బట్టి, ఉక్కుతీగ బలీయమైనది) వలన ఎక్కువ రిట్రెడ్‌లు చేయవచ్చును. మీ ట్రక్ నుంచి అధిక లాభం పొందండి ఎక్కువ మైలేజీకోసం హై-మైలర్ జి8 వేయండి.

GOOD YEAR
గుడ్ ఇయర్-ప్రపంచంలోని టైరు కంపెనీలలో పెద్దది

సంఘీభావం
రెడ్ లేబుల్ ప్యాకెట్టుకు హెచ్చు
కప్పుల మంచి టీ నిస్తుందని అందరూ
వొప్పుకుంటున్నారు.

అందుకనే రెడ్ లేబుల్
భారత దేశంలో అత్యధికంగా
అమ్ముడయే టీ ఆకు.

BB 6389

చిత్రభూమి

చలనచిత్ర పరిశ్రమకు తోడునీడగా ఫిలింజర్నలిజం

"చలనచిత్రపరిశ్రమకు ఫిలింజర్నలిజంకు అసాధారణమైన అవినాభావ సంబంధం వున్నది. పరిశ్రమ ప్రేయస్సే జర్నలిస్టుల లక్ష్యం కావాలి. చలన చిత్రాల ప్రమాణాలు సందేహాస్పదమైన స్థితిలో ఉండా ఈ పరిశ్రమ ఆర్థిక సుస్థిరత కూకటి వేళ్ళతో కదులుతున్న ఈనాటి స్థితిలో ఫిలింజర్నలిజం చేయగలిగినది ఎంతైనా ఉంది. ఫిలిం జర్నలిస్టులు తమ రచనల్లోని ప్రమాణాలు పెంచుకొంటూ, పరిశ్రమ ప్రగతిని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తూ, పరిశ్రమకు తోడునీడగా ఉండగలరని ఆశిస్తున్నాము", అని ప్రముఖనటుడు అక్కినేని నాగేశ్వరరావు, ప్రముఖ చలనచిత్ర వాణిజ్యవేత్త సుందర్‌లాల్ నహతా ఇటీవలనే మదరాసులోని ఉడ్ లాండ్స్ హోటల్లో జరిగిన "తెలుగు సినిమా డైరీ" ఆవిష్కరణోత్సవ సభలో అన్నారు. ఆవిష్కరణోత్సవానికి సుందర్‌లాల్ నహతా అధ్యక్షత వహించారు. అక్కినేని నాగేశ్వరరావు ఈ కొత్తతరహా పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్టార్ అండ్ స్టైయిల్ తదితర పత్రికల ప్రాంతీయ విలేఖరి వారాలు ప్రకాశం సంపాదకత్వంలో ఈ డైరీ వెలువడింది. నగరంలోని అన్నిభాషల పత్రికల విలేకరులు, సంపాదకులు, ఫోటోగ్రాఫర్లు ఈ సభకు హాజరయ్యారు.

ప్రారంభంలో వారాలు ప్రకాశం సదస్యులకు స్వాగతంచెపుతూ ఇలాంటి పుస్తకాన్ని ప్రతిఏటా ప్రచురిస్తున్నామని, ఫిలిం పరిశ్రమ ఎంతగానో సహకరిస్తున్నదనీ అన్నారు. "ఫిలిం జర్నలిజంలో నవ్యతను తూచాలన్న లక్ష్యమే ఈపుస్తకప్రచురణలో గల ముఖ్యోద్దేశ్యం అని ప్రకాశంఅన్నారు.

సుందర్‌లాల్ నహాతా ప్రగతి పథంలో ముందంజవేస్తున్న ఈనాటిసంపుటిలో పత్రికల గురుతర బాధ్యతలనుగురించి ప్రస్తావించారు. ఫిలిం జర్నలిజంలోకూడా కొత్తదనం రావాలనిచెపుతూ, అనాడు ఆవిష్కరింపబడిన "సినిమాడైరీ" తాను చూశామనీ, తమకు బాగానచ్చిందనీ, ఇందులో ప్రకాశం కృషి కొట్టవచ్చినట్లు కనిపిస్తోందని తెలుపుతూ, రానున్న సంవత్సరాలలో యీ డైరీఇంకా ఎక్కువ వివరాలతో రాగలదని ఆశించారు.

"డైరీని ఆవిష్కరించిన అక్కినేని నాగేశ్వరరావు, ప్రసంగిస్తూ తాము మొదటినుంచి జర్నలిస్టులకు అతి నన్నిహితుడినని అయినా తాజే ఎక్కువ వివరాలకు గురి అయ్యానని అన్నారు. "సద్విమర్శలను మేము ఎప్పుడూ ఆహ్వానిస్తాను, పరోక్షంగా జేసే విమర్శలను నేను అభిలషించను" అనికూడా అన్నారు.

డైరీగురించి ప్రస్తావిస్తూ, ఈ పుస్తకాన్ని ఎంతో కృషితో, ఎంతో అందంగా ఎంతో కొత్తగా రూపొందించిన ప్రకాశం కృషిని అభినందించారు.

అంతకు క్రితం ప్రసంగించిన సుందర్‌లాల్‌నహతా అక్కినేని ఒక మహా నటుడిగా ఎన్నో చేయవలసి వుందని, మంచి చిత్రాలనే రూపొందించాలని అన్నారు. ఇందుకు శ్రీ అక్కినేని సమాధానంఇస్తూ, చక్రవర్తి చిత్ర తరహాన రెండుచిత్రాలు నిర్మించి ఇంతవరకు తొమ్మిదిలక్షలు పోగొట్టుకున్నామని, ఎటొచ్చీ ఏదయినా ఘనంగా చేయవలసిందీ, చేయగలిగిందీ సుందర్‌లాల్ నహతా గారేనని అన్నారు.

ఈ పుస్తకాన్ని ప్రచురించిన కవితా బుక్ డిస్ట్రిబ్యూటర్స్ తరపున ఆర్.లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు. అనంతరం విందు జరిగింది.

కొత్త పద్ధతి

బహురంగుల ముఖచిత్రంతో తయారయిన ఈ డైరీకి అక్కినేని తొలిపలుకు వ్రాశారు. తెలుగు, హిందీ తారల చిరునామాలు మాత్రమేగాక, డైరీలో శ్రీయుతులు అక్కినేనిఎన్. టి. రామారావు, జగ్గయ్య, శోభన్‌బాబు, చలం, ఎస్. వి. రంగారావు, నాగభూషణం, హరనాథ్, భానుమతి, జమున, శారద, జయలలిత మొదలైన తారల ఇంటర్వ్యూలు, ప్రముఖ తారలందరి ఫుల్‌సైజు ఛాయాచిత్రాలు, సినిమా పరిశ్రమలో సైలెంట్‌నుంచి నంఘటనల వివరాలు, ప్రపంచంలో వివిధ దేశాల్లో జరిగే ఫిలిం ఫెస్టివల్స్ కబుర్లు, చలనచిత్ర పితామహులు దాదాసాహెబ్ ఫాల్కేతో 1931 లో ఒక మరాఠీ పత్రిక జరిపిన గోష్ఠి ఉన్నాయి. ప్రతిశీర్షికకు, ప్రతిగోష్ఠికి బాపు వేసిన వ్యంగ్యచిత్రాలు ఒక ముఖ్యాకర్షణ యం.చిత్రరంజన్‌గారికి యీ "సినిమాడైరీ" అంకితంగా యిచ్చారు. ప్రతులకు: కవితా బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 16, గోవిందస్ట్రీట్ మద్రాసు-17.

* * *

జోయ్ బంగ్లాదేశ్ వచ్చేనెల విడుదల

ఐ. యస్. జోహార్ నిర్మించిన "జోయ్ బంగ్లాదేశ్" చిత్రం నవంబర్ 5వ తేదీన ఉత్తర దేశంలో విడుదలవుతున్నది. నవంబర్ 19న బొంబాయి తదితర మధ్య రాష్ట్రాలలో విడుదలవుతున్నది. బంగ్లాదేశ్‌నటి కబరీ చౌదరి ముఖ్య భూమిక నిర్వహించిన ఈ చిత్రంలో జోహార్ కొడుకు రాజీవ్, కూతురు అంబికా ముఖ్య పాత్రలను నిర్వహించారు. ఇందీవర్ పాటలు, కల్యాణ్‌జీ, ఆనంద్‌జీ సంగీతంనమకూర్చారు. జోహార్ స్వయంగా దర్శకత్వం వహించారు.

* * *

"ప్రేమనగర్" కథతో తమిళ, హిందీచిత్రాలు

"ప్రేమనగర్" చిత్రం కథతో తమిళ హిందీ భాషలలో చిత్రాల నిర్మాణానికి విజయా, నురేష్ బాబు సన్నాహాలు చేస్తున్నారు. తమిళ చిత్రం షూటింగ్ వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. శివాజీ గణేశన్ ముఖ్య భూమిక నిర్వహిస్తారు. కె. యస్. ప్రకాశరావు దర్శకత్వం వహిస్తారు. రామానాయుడు నిర్మాత హిందీ చిత్రాన్ని నాగిరెడ్డి విజయా ఇంటర్నేషనల్ బేనర్ క్రింద నిర్మిస్తారు. ఏర్పాట్లు ఇంకా పూర్తి కాలేదు.

"చలాకిరాణి కిలాడిరాజు" చిత్రంలో విజయలలిత

'చలాకిరాణి కిలాడిరాజు' ఈ నెలలో విడుదల

ఎం. సి. ఆర్. మూవీస్ వారి "చలాకిరాణి కిలాడిరాజు" పూర్ణవారి ద్వారా ఈ నెల 29వ తేదీన జంటనగరాలలో విడుదలవుతున్నది. కృష్ణ, విజయలలిత, అంజలి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, విజయశ్రీ నటించిన ఈ చిత్రానికి విజయ్ దర్శకుడు, సత్యం సంగీత దర్శకుడు.

* * *

"కళ్యాణ మంటపం" శతదినోత్సవం

మధుమూవీస్‌వారి వర్ణచిత్రం "కళ్యాణ మంటపం" శతదినోత్సవం గతవారం మద్రాసులో జరిగినది. సభకు సుప్రసిద్ధ తమిళనటుడు ఎం.జి. రామచంద్రన్ అధ్యక్షత వహించారు. పి. పుల్లయ్య, తాతినేని ప్రకాశరావు, షాహుకారు జానకి, రాజేంద్ర ప్రసాద్, నాగేశ్వరరావు, నాగభూషణం, జగ్గయ్య తదితర ప్రముఖులు హాజరైనారు.

ముఖ్యఅతిథిగా వచ్చిన నాగేశ్వరరావు, నాగభూషణం షాహుకారు జానకి, ఎం. జి. రామచంద్రన్ ప్రసంగాలుకూడాచేశారు. జగ్గయ్య సందేశాలు చదివారు.

శోభన్‌బాబు, కాంచన, అంజలీదేవి, జగయ్య, గుమ్మడి, నాగభూషణం, రమాప్రభ, పండరీబాయి, నిర్మల, సంధ్యారాణి, నంబాకుల రచయిత తొట్టిముంత శివరామకృష్ణ, సంగీతదర్శకుడు ఆదినారాయణరావు, కెమెరా యన్. వెంకటరత్నం, పాటల రచయితలు ఆరుద్ర, దాశరథి, గాయని-సుశీల, దర్శక నిర్మాత వి. మధుసూదనరావు ఈచిత్రం నూరురోజులపాటు ఆడిన విజయవాడ, నెల్లూరు థియేటర్ యజమానులు ట్రాఫీలనుపొందారు.

* * *

కిషోర్‌కుమార్ నైట్ వాయిదా

అనివార్య కారణాలవల్ల "ఆదివారం రాత్రి సాయంకాలం లాల్‌బహదూర్ స్టేడియంలో జరగవలసిన కిషోర్‌కుమార్ నైట్ కార్యక్రమం వాయిదా పడినదని నిర్వాహకులు శనివారంరాత్రి ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు" ఈ కార్యక్రమం మళ్లీ నెల రోజులలో జరగుతుందన్నారు.

వేదాంతం రాఘవయ్య కాలధర్మం

సుప్రసిద్ధ సినీ దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈనెల 19వ తేదీ సాయంకాలం మద్రాసు జనరల్ ఆస్పత్రిలో మరణించారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఎనుమందుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు.

రాఘవయ్య నృత్యదర్శకులుగా సినిమా రంగంలో ప్రవేశించి దర్శకత్వ బాధ్యతలు చేపట్టి అనేక విజయవంతమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. చలన చిత్ర నిర్మాణ రంగంలో కూడా ప్రవేశించినప్పటికీ దర్శకుడుగానే స్థిరపడిపోయారు. పౌరాణిక, జానపద చిత్రాలనేకాక, దేవదాసువంటి సాంఘిక చిత్రాలు పెక్కు ఆయన సారథ్యంలో తయారైనవే. ఇటీవలి కాలంలో ఆయన దర్శకత్వంలో నిర్మాణమైన భారీ వర్ణ చిత్రం 'రహస్యం' ఆర్థికంగా దెబ్బతిన్న తర్వాత అంజలీదేవి స్వంత చిత్రాలకు దర్శకత్వం వహించే ఒకటి రెండు అవకాశాలు లభించినప్పటికీ, ఆయన వెనక జరిపినారనే చెప్పాలి. కొంతకాలంగా ఆయన అస్వస్థులుగా ఉన్నారు.

* * *

అశోక్ కుమార్ షష్ట్యబ్ధిపూర్తి

సుప్రసిద్ధ హిందీ నటుడు అశోక్ కుమార్ ఈ నెల 18వ తేదీన బొంబాయిలో తమ షష్టిపూర్తి ఉత్సవం జరుపుకొన్నారు.

అశోక్‌కుమార్ పి.ఎ.గా ఉంటూ నిర్మాతగా మారి "అధికార్" అనే విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన ఎస్. ఎం. సాగర్ ఈ సందర్భంలో ఒక విందు ఏర్పాటు చేశారు. విందుకు నర్గిస్, సునీల్ దత్, నిరూపరాయ్, షహీదారెహమాన్, నిమ్మి, ధర్మేంద్ర, హెలెన్, తనూజ, జాయ్‌ముఖర్జీ, బల్‌రాజ్‌సాహనీ, ప్రదీప్ కుమార్, దేబ్‌ముఖర్జీ, జైరాజ్, కె. ఎన్. సింగ్, చంద్రశేఖర్, జలాల్‌ఆగా, సర్దార్ అక్తర్, కిషోర్‌సాహు, కబరీచౌదరి, బి.ఆర్ భోప్తా, సుబోధ్‌ముఖర్జీ, దేవేంద్రగోయెల్, జె. ఓమ్‌ప్రకాశ్, యష్ భోప్తా, విజయ్ ఆనంద్, ఎ. ఆర్. కార్దార్, అసిత్‌సేన్, యస్. డి. బర్మన్, కె. ఎ. అబ్బాస్, ఇందర్‌రాజ్ ఆనంద్, పృథ్వీరాజ్‌కపూర్, గోపీకృష్ణ, షకీలా బానూభూపాలి తదితరులు ఆయనను అభినందించి పూలమాలలు వేశారు.

ఈ సందర్భంలో అశోక్ సోదరులలో ఒకరైన కిషోర్‌కుమార్ వినోద ప్రదర్శనం జరిగినది.

అశోక్‌కుమార్‌కు ఇద్దరు తమ్ములు ఒక చెల్లెలు ఉన్నారు. శశధర్‌ముఖర్జీ ఆయన బావగారు. అశోక్‌ను సినిమాలలో ప్రవేశపెట్టినది ఆయనే.

* * *

చేరిచేరీలో డబుల్ కేబరె నృత్యప్రవేశం

నిర్మాత కేవల్‌కశ్యప్ తన చిత్రం "చోరీచోరీ" కోసం ఇటీవల ఒక కొత్త తరహా కేబరె నృత్యాన్ని చిత్రీకరించారు బిందు అనే నర్తకితో మొదట ఒక కేబరే నృత్యాన్ని తెలుపు నలుపు ఫిలింపై చిత్రీకరించారు. దానిని ఎడిట్‌చేసి సిద్ధంచేసిన తర్వాత రాజ్‌కమల్ కళామందిరంలో మరో సెట్టువేసి దానిపై ఒక తెర అమర్చి తాలుత చిత్రీకరించిన ఫిల్ముని ఆ తెరపై పడేటట్టు చేసి, ముందు భాగంలో తిరిగి బిందు చేత కేబరె నృత్యంచేయించి తెరపై దృశ్యం, నృత్యదృశ్యం రెండు ఒకే ఫిలిమ్ ప్రేమలోకి వచ్చే విధంగా చిత్రీకరించారు. చిత్రంలో అతిథి నటుడుగా కనిపించే జితేంద్ర ఈ నృత్యాన్ని సమర్పిస్తారు.

* * *

కోడుకు దర్శకత్వంలో తండ్రి గానం

సుప్రసిద్ధ సంగీత దర్శకుడు నవీన్ దేవ్ బర్మన్ తొలిసారిగా మరో సంగీత దర్శకుని దర్శకత్వంలో పాటపాడారు బర్మన్ ఇదివరకు తాను దర్శకత్వం వహించే చిత్రాలలో ఒకటి రెండు పాటలు పాడారు. ఈసారి తన కుమారుని దర్శకత్వంలో శక్తిసామంత చిత్రం "అమర్ ప్రేమ్"కోసం ఈ పాటపాడారు. ఆనంద బక్షీ ఈపాట వ్రాశారు.

వీనపాటి నరసింహమూర్తి బృందం ఇటీవల రవీంద్ర భారతిలో ప్రదర్శించిన కురుక్షేత్రం నాటకంలో రెండవ దృశ్యాలు.

వర్తమాన ప్రణాళిక ప్రగతి సమీక్ష

(4వ పేజీ తరువాయి)

ప్రారంభించింది. భువనగిరిలోని పాలశీతల కేంద్రం 1969-70లో రోజుకు 6000 లీటర్ల పాలను నిర్వహించగా యీ సంవత్సరం 16,000 లీటర్ల పాలను నిర్వహిస్తుంది. హైదరాబాదునగరంలోఅల్వాయి చుట్టుంపాలకు సబ్సిడీ పాలసరఫరా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. దిగువ పేర్కొన్న వివిధ పాడిక్షేత్రాలు క్రింది విధంగా పాలసరఫరానునిర్వహిస్తున్నాయి; విజయవాడ 72,460 లీటర్లు, హైద్రాబాదు 60,000 లీటర్లు. పశాఖపట్టణం 6,7000

1970-71లో చిన్నతరహా పరిశ్రమల నిమిత్తం 61 లక్షలు కేటాయించారు. రాష్ట్రంలో 20 సాంప్రదాయకహార్తిశామిక వాటికలు 15 సహాయక హార్తిశామిక వాటికలున్నాయి.

1970-71 లో పైపుల ద్వారా నీటి సరఫరా, మామూలు బావుల ద్వారా నీటి సరఫరా పథకాల క్రింద రు. 156-75 లక్షలు కేటాయించారు. పైపుల ద్వారా నీటి సరఫరా పథకం క్రింద ఆంధ్ర ప్రాంతంలో 25,000 జనాభా గల ఐదు గ్రామాలకు, తెలంగాణా ప్రాంతంలో 84,000 జనాభాగల అరు గ్రామాలకు నీటి సరఫరా జరిగింది. అదే సంవత్సరంలో మామూలు బావుల ద్వారా నీటి సరఫరా క్రింద ఆంధ్ర ప్రాంతంలో 3.10 లక్షల జనాభాగల 620 గ్రామాలలోనుతెలంగాణాప్రాంతంలో 2.65 లక్షల జనాభాగల 530 గ్రామాలలోను, నీటి సరఫరా జరిగింది.

బడుగు పథాల సంక్షేమం

1970-71లో రాష్ట్రంలో పెద్దాలు కులాలు, యితర వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం రు. 28,30లక్షలుఖర్చుచేశారు. రాష్ట్రంలో 734 మంది విద్యార్థులకు ప్రిమ్యాట్రిక్ స్టైపండ్లు స్కాలర్‌షిప్పులు మంజూరుచేయబడినాయి. ఈ సంవత్సరంలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారికి ఉద్దేశించబడిన 29 ప్రభుత్వహాస్టళ్ళనిర్వహణ కొనసాగించబడింది. పెద్దాలు జాతుల సంక్షేమానికి రు. 123.58 లక్షలుఖర్చుచేశారు. రాయలసీమలో 1, తెలంగాణాలో5,ఆశ్రమ పాఠశాలల నిర్మాణకొనసాగించబడింది. 951 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, దుస్తులు సరఫరాచేశారు. ఎరుకల, యానాది, సుగాలీలకు చెందిన 308కుటుంబాలకు ఇండ్లు నిర్మించారు. వాటికితోడు, నాగటి పథకాలను సరఫరాచేశారు.

మత్స్య పరిశ్రమ:

రాష్ట్రంలో 1970-71లో మత్స్యపరిశ్రమాభివృద్ధికార్యక్రమంక్రింద రూ. 40.67 లక్షలు ఖర్చుచేశారు. కోస్తాఆంధ్రప్రాంతంలో 27 పడవలకు యంత్రపరికరాలు అమర్చారు. రాష్ట్రంలో 105లక్షలఫింగర్‌లింగ్స్ పంపిణీచేశారు. రాష్ట్రంలో చెరువు కూటులలో లభించే 78 టన్నుల మేరకు కోస్తా ఆంధ్రలోని, సముద్రతీరంలో 160 టన్నుల చేపలను విక్రయించడం జరిగింది. ఎండురొయ్యలను అమెరికాకు ఎగుమతి చేయడంకూడా జరిగింది.

సహకార శాఖ

1970-71లో సహకార రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించబడింది. రాష్ట్రంలో 1971 మార్చి ఆఖరునాటికి వివిధ సహకార కార్యక్రమాల క్రింద 187.45 లక్షలు ఖర్చుచేశారు. వ్యవసాయ పరపతి సంఘాలలో సభ్యత్వానికి సంబంధించి 1970 మార్చి ఆఖరునాటికి 31.32 లక్షల మంది సభ్యులుగాయున్నారు. 1970 సంవత్సరంలో 66,700 మంది క్రొత్తగా సభ్యులుగా చేరారు. తత్ఫలితంగా 1971 మార్చి ఆఖరునాటికి మొత్తం సభ్యులసంఖ్య 32 లక్షలకు చేరుకొంది వ్యవసాయాభివృద్ధి నిమిత్తం స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాల రూపంలో, సహకార సంఘాల ద్వారా 25 కోట్లు పంపిణీ చేశారు.

1970-71లో ప్రకాశం, ప్రణాళికేతర కార్యక్రమాల క్రింద అదనంగా 950 గ్రామాలు 16కుగ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేశారు. తెలంగాణాలో అదనంగా 425 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేశారు.

పరిశ్రమలు

రాష్ట్రంలో 1970-71 సంవత్సరంలో భారీ పరిశ్రమలు, మధ్యతరహా పరిశ్రమల నిమిత్తం 169.19 లక్షలు కేటాయించబడగా యిదే సంవత్సరంలో రు. 118.55 లక్షలు అనగా 70 శాతం మేరకు ఖర్చు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఒనిజ సంపద అభివృద్ధి నిమిత్తం విజయవాడ, విశాఖపట్టణం సర్వే పనుల నిమిత్తం ఖనిజ సంపద 2.48 లక్షలు ఖర్చు చేశారు.

రేపటి పౌరులు

(4వ పేజీ తరువాయి)

వాళ్ళు తల్చుకుంటే ఏదైనా చెయ్యగలరు. విద్యార్థుల్లో ఉద్రేకాలు పెరిగాయి. విద్యార్థులంతా రామారావుపై చర్య తీసుకోవాలని అరవడం ప్రారంభించారు. టికర్స్‌స్టాల్స్ రూమ్,పై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. పరిస్థితి నంతా స్కూలు కిటికీలు అద్దాలన్ని ముక్కలు ముక్కలుగా మారాయి.

పది హేను నిమిషాల తరవాత 'పోలీస్ వ్యాన్' స్కూల్ ఆవరణలోకివచ్చిఆగింది. విద్యార్థులంతా చెల్లాచెదురై దూరంగావెళ్ళి ఒకసభ ఏర్పాటు చేసుకొని, రామారావును ఇక్కడినుండి 'ట్రాన్స్‌ఫర్' చేసేంతవరకు నిరవధికంగానమ్మివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ సంఘటనను ఊర్లో కొందరు తమ స్వార్థానికి ఉపయోగించు కోవడానికి ప్రయత్నించారు. "రామారావు విద్యార్థిపై జరిపిన అత్యాచారాన్ని" ఖండించారు.

* * *

మరునగా మూడురోజులనుండి విద్యార్థులు స్కూలును బహిష్కరిస్తున్నారు. "రా మా రా వ్...డౌన్...డౌన్..." స్టూడెంట్ యూనియన్ జిందాబాద్"అంటూ వీధులవెంబడి ప్రదర్శనలు ప్రారంభించారు

దక్షు ఎక్కడిసుంది వచ్చిందోకాని గోడలపై నమ్మి కారణాలనుగూర్చిచెప్పే "వాల్‌పోస్టర్లను" అతికించారు. నమ్మిన విరమింప చేయడానికి హెడ్మాస్టర్ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి. రామారావుతో "క్షమాపణ" చెప్పించడానికి హెడ్మాస్టర్ విద్యార్థి నాయకులతో చేసిన ప్రయత్నాన్ని వారు తిరస్కరించారు.

నమ్మి విషయం జిల్లాపరిషత్ చైర్మన్ గారికి తెలిసి పరిషత్ 'సెక్రటరీ'ని వెంటనే పంపించారు. ఆరోజు విద్యార్థులఅల్లరి చేయివాడే పోయింది. ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళుచువ్వడం ప్రారంభించారు. 144 సెక్షన్ విధించారు. సెక్రెటరీగారికి విద్యార్థులకు జరిగిన చర్చలు విఫలమైనవి. తప్పనిసరిగా ఇక్కడినుండి రామారావును ట్రాన్స్‌ఫర్ చేయాలని విద్యార్థులు పట్టుబట్టారు.

చివరకు విద్యార్థుల కోరికే నెరవేరింది. సెక్రెటరీగారు అక్కడికక్కడే 'ట్రాన్స్‌ఫర్' ఆర్డర్ ప్రసాదించారు. విద్యార్థులంతా సంతృప్తి చెందారు. ఏదోసాధించామనే 'ధీమా' వాళ్ళ ముఖాలలో కనిపిస్తున్నది. కానీ నిజానిజాలు వాళ్ళకు తెలియవు. వాళ్ళంతా ఈ దేశాన్ని ఉద్ధరించే రేపటి పౌరులు.

'ప్రసన్న భారత' కర్త

(3వ పేజీ తరువాయి)

మని దానికె తమ శక్తిని ధార వోసిరి.
స్వదేశీయాభిమాన మన్నది కవింద్రు
లందు మిక్కుటముగా నగపడు చున్నది.
పద్యున కిది మూతము.
"అడిన మాటనిల్చుకొన సంచిత
రాజ్యము వీడి కానకిన
చేడియతో కుమారకుని చేర్చి
కడుంగడుగాని చెంది పూ
బోడిని బుత్రునమ్ముకొని
హెక్కకమాలని బొల్చురాజు లీ
రేడు జగంబులందు జని యించిరె
యిక్కడ గాకయెక్కడన్.
రా.సు. రాట్కువి పద్యు లుపాధ్యాయ పదవిని గౌరవాస్పదము చేసి యున్నారు ఆయన గారి జీవితమున "గురు శిష్య సంబంధము" విదదీయరాని బంధముగ పరిణమించి యుండుటచేతను, లోకమున వాక్సంబంధ లోకమున జ్ఞాన పీఠమున, చదువుల మర్మముల చదువు నవనరమున 'గురువు- శిష్యు'డ వీరిద్దరు ప్రధానులగుట చేతను తమ"ప్రసన్న భారతము"న 'ఉదంకుని'కథతో కారంభట్టిరి. గురువుమహిమను దెనవాడు. గుకార పంచకారమును సూచించునట. గుకారము తన్నిరోధ హేతువుగా పరిణ మించునట. 'అజ్ఞానాంధకారము నరుగఁజేయువాడు 'గురువు.' గురువు కుంచినీడిపునకుఁ బ్రతిరూపము. గురుబల మాతగాఁ బభయరానిది లేదు. అందుచే 'ఉదంకోపాఖ్యానమందు 'గురుబల మొప్పు నేని, బడగూడగరాని యదృష్టమున్నచో' యని ప్రబోధించిరి. విద్యార్థి పకుటాయి మానుడు 'ఉదంకుడు' ప్రథమమున 'పద్యమున' మరొకచో 'గద్యమున' నీ కథను సంస్పృశించినాఁడు. ఈ కథయందు నన్నయగారి రచనా సౌందర్యము, సరళసొబగు, కథకా స్వీకరింపఁబడినది. ఇందు కవి యనుకరణా శిల్పము గోచరించును. కొన్నిచోట్ల పద్యములకు వచనములు, వచనములకు పద్యములు వ్రాయఁబడినవి.

ప్రసన్న భారత మందలి ప్రతికథయు సంక్షిప్తమై, రసోల్బణములై, చిన్నవైనను, పెన్నిధులట్టివై యలరాడు చున్నవని నేనను చుంటిని. ఈ ఉదంకోపాఖ్యానమందలి కవి రచనా విధానము నరయుదము.

వ్యాసుల శ్లోకము:
యథానవనీతం హృదయం
బ్రాహ్మణస్య, వాచిక్షురో
నిశితః తీక్ష్ణధార ద్విదుభయ
మే తద్విపరీతం
క్షత్రియస్య, తదేవ గతే
న శక్యోహం, తీక్ష్ణ
హృదయత్వా, తం శాప
మన్యథాకర్తుం గచ్ఛతాం.

సన్నపాద్యం పద్యము:-
నిందు మనంజనవ్యనీత
సహనము పట్టు దారుణా
ఖండల శస్త్రతుల్యము
జగన్నుత విప్రులయందు నిక్కుమీ
రెందును, రాజులందు విపరీతము
గావున విప్రదోషు నో
పంతతి శాంతుఁడయ్యు నరపాలుడు
శాపము గ్రమ్మరింపగన్.

రా.సు. రాట్కువి:-
"బ్రాహ్మణుని వాక్కువ
జ్రాతి పరుషమయ్యు
మనము నవనీత
సదృశమై యలరు కతన
శాపమీ యంగ ద్రివృంగ
నోపు, నృపుడు
శాపమిడు గాని, త్రివృంగ
నోపఁ డనపు".

నన్నయ "ప్రసన్నుఁడయ్యెడు" నిత్యాదిగా మహిమ నానాదులగు యహికులనాథుల గూర్చి చెప్పిన పద్యములన్నియు నిందు చిన్న చిన్న పద్యముల రూపముఁ దాల్చినవి. అవి రతనము లయితే, యివి ముత్యములు ఉదాహృతి:-

"బహువనపాద పాదా.....అనుదానికి
"పృదుపనోరధి త్రైల నరిత్పురీగ
భీర విశ్వంభరాధారి యగుచు
హరి పర్యంక మగు
నసం తాహ్వయుండు
స్కంత్యపాపతి మాకు ప్రసన్నుఁడగుత.

గంభీరముగ సాగిన నన్నయగారి "సాపద్లోపాఖ్యానము" "కద్రూవినత"లను శీర్షికలో సంగ్రహమైనది. యయాతి చరిత్రమును నిందు నరళముగా, సుందరముగా వ్రాయబడినది. శుక్రాచార్యుఁడిట్లు భారతము నందు వలెనే పద్యపానము చేయరాదని శాసించును. ఈ క్రింది పద్యముఁగనుడు.

"ప్రాణ రక్షణమందు
విప్రార్థ మందు
పెండ్లి కార్యమ్ములందు
గో వితతి యందు
స్త్రీజన త్రాణ మందు
శాస్త్రీయ మగును.

బొంకులాడుట, పేరొందు బొంకరాదు. వరళ సుందరమైన యిది "నన్నయ, పోతన్నలు జన్మిన వచ్చుట లేదా తర్వాత నింకొకటి నరయుదము.

(ఇంకా ఉంది)

స్వరాజ్యం

(5 వపేజీ తరువాయి)

అనుకున్న ధోవతి చెంగును చేతబట్టుకొని గెంతుతూవేదిక దగ్గరకు పరుగెత్తుకొచ్చారు శెట్టిగారు కూడా ఆయన అడుగులో తన మడుగులు వేసారు. చలపతిరావుగారు వేదిక దగ్గర తీవిగా నిలబడి తన గుబురు మీసాం నోమాట త్రిప్పుకొని చెప్పటం ప్రారంభించారు. "మహాశయులారా! మన ఊరి ప్రజల్లారా! నిన్నటి నుండి నేను మీకు ఉపన్యాసం చెప్పాలని- నాఆశయాలు మీకు వివరించాలని ఎంతో ప్రయత్నిస్తున్నాను. నేడు నా ప్రయత్నం ఫలించింది" అంటూ వెనక్కితిరిగిడాక్టర్ రాధను, హరికృష్ణను శాస్త్రిగారిని విచిత్రంగా చూసి తిరిగి సభవైపు మళ్ళి "ఇవాళ రేపు ఎవ్వరినీ నమ్మటానికి వీల్లేదు ఎందుకంటే మన దేశంలో విద్యావంతులుబాలాతక్కువ.అయినప్పటికి దేశంలో నిరుద్యోగ సమస్య కాటి చెట్టులా పెరుగుతూపోతోంది.విద్యావంతులకు ఉద్యోగాలు దొరకడం లేదు వాళ్ళంతా పల్లెటూర్ల మీద పడి అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. కొందరు నిరుద్యోగులు రాజకీయాలలో చేరి పదవులకోసం పొరాడుతున్నారు ఈ మాటవిని హరికృష్ణ మండిపోయాడు. ఏదో అరవబోయాడు. రాధాదేవి "ఓర్పు వహించమని"సంజ్ఞచేసింది. శాస్త్రిగారు భారంగా తలవంచుకొని కూర్చున్నారు.

చలపతిరావు గారు చెప్పుకు పోతునే ఉన్నారు"..."ఇలాంటి వాటినినేను సహించను. నిజాన్ని నిర్భయంగా చెప్పటమే నా జీవితధ్యేయంగా భావించిన నేను ఈ విషయంలో అబద్ధం ఆడలేక పోతున్నాను. ఈ రోజు మీరు నన్నింతగా గౌరవిస్తున్నారంటే దానికి కారణం నా ఈ "సత్యసంధతే"నని మీకు తెలుసు-నాకు తెలుసు" రావుగారు చుట్టూ చూశారు.

"ఇవాళ మనఊళ్ళోపయనులోఉన్న ఒక అమ్మాయి దవాఖానా ఖులాయించటం- అందుకు హరికృష్ణలాంటి యువకుడు సహాయపడటం- శాస్త్రిగారులాంటి కురువృద్ధులు అధ్యక్షత వహించడం -పైకి బాగానే కన్పించినా కాస్త దీర్ఘంగా ఆలోచిస్తే అసలు సంగతి అవగాహన కాకపోదు. ప్రజల్లారా! మీకు కోపధ్రకూడదని ముందే కోరుతున్నాను. నాకు మాత్రం ఈ ఊళ్ళో 'దవఖానా' ఉండాలని లేదా? మన ప్రజలు బాగుపడాలని లేదా? ఉంది. అందుకే ఈ అన్యాయాన్ని సహించలేక పోతున్నాను" గొంతెత్తుక అరిచారు రావుగారు. వెంటనే రాధదేవి కుర్చీలోంచి అడిగింది. "చలపతిరావుగారూ! ఏమిటీ మీరు మాట్లాడుతున్నది? ఈ ఊళ్ళో హాస్పిటల్ నెలకొల్పడం అక్రమమా? మీద ప్రజలకు సేవచేయడం అన్యాయమా? ఏమిటి మీరంటున్నది?" ఆమె గట్టిగా అడిగింది. గ్రామప్రజలంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు. "ఔను. అదే... అక్రమము అంటున్నాను. అన్యాయం అంటున్నాను"

"ఎందుకు? ఏ కారణాలను ఆధారంచేసుకొని అమాటు అంటున్నారో చెప్పగలరా?" ఆమె న్యాయస్థానంలో న్యాయవాది ప్రశ్నించినట్లుగా అడిగింది." చెబుతాను. ఆవిషయం నా ఊరి ప్రజలకు చెబుతాను.

"మీరు ఆవేశపడకూడదు"అంటూ రావుగారు ప్రజలవైపు తిరిగారు.

"ప్రజల్లారా! ఈ అమ్మాయి ఊరు పేరూ మీకు తెలవదు. ఎక్కడ పుట్టిందో ఎక్కడ పెరిగిందో ఎవరి కూతురో కూడా మీకుతెలియదు. నిన్నటిదాకా ఈవిదముఖం మీరు చూసి ఎరుగరు. ఇవాళ మన ఊరు వచ్చి— ప్రజలు... దేశసేవ" అంటూ మాట్ల